నిషా వాడికి ఎక్కుతున్నట్టుంది."

"సిన్న లంజ దగ్గర సిన్న జబ్బులూ పెద్దదాందగ్గర పెద్ద జబ్బులూ వుండవ్! అందర్దగ్గరా గొరుకూ, సెగ, అడ్డకర్ర ఇంకా ఏవేటో వుంటాయి. వెంటనే ఎల్లి డాకేటరు దగ్గర ఇంజీసను సేయించుకోవాలి. లేకపోతే పొద్దుటికి కాకపోతే పది రోజులు కన్నా తగులుకుంటాది. డాకేటరు ఎక్కడో సిటీలో వుంటారనుకోకండి. ఈ లంజవీది సివర్నే వుంటాడు. ఆడు కూడా, ఈళ్ళ జబ్బులమీదే పడి బతుకుతుంటాడు. ఇప్పుడా మారాజు వూళ్ళో మూడంతస్తుల మేడ కట్టాడు- ఈళ్ళ డబ్బుతోనే-"

"అంత డబ్బొస్తుందా అతనికి?"

"ఆ! ఈళ్ళు వారం వారం ఆ డాకేటరు దగ్గరకెళ్ళి సూపించుకుంటారు. అంతా పరీచ్చ సేస్తాడో లేదోగానీ రెండేసి ఇంజీసన్లు కసిక్కున పొడిసి, పది రూపాయలు తీసుకుంటాడు. అదే బయట మరో డాకేటరయితే అయిదే పుచ్చుకుంటాడు. కానీ ఈళ్ళు ఈ గుమ్మాలొదిలి బయటకెళ్ళరు. ఎల్తే ఆ సమయంలో రెండుమూడు బేరాలు పోతాయిగదా!"

"రోజూ ఒక్కొక్కరి దగ్గరికి ఎందరొస్తూ వుంటారు?"

"సీజన్ని బట్టి వొస్తారండి. మంచి సినిమా వొచ్చిందనుకోండి. ఒక్కోదాని దగ్గరికి పాతికనించే ఏభైమందివరకూ వస్తారు."

"మైగాడ్! ఏభైమందే!"

"ఏభైమందేటి బాబూ! లోకంలోవున్న మొగజనాబా అంతా వొచ్చినా భరించగలరు. ఆళ్ళు మనుసులనుకున్నా

కేంటి? రాళ్ళు. రాళ్ళు బాబూ! వొట్టి రాళ్ళలాగా మారిపోయారు. అస్తేల్సుకుంటే గుండె సెరువైపోద్ది! మరి ఆళ్ళు పుట్టడవేఁ అలాగ పుట్టారో, లేక అలవాటే అయిపోయారో తెల్దు. బహుశ రెండూ అనుకుంటా. లేదా ఆ డాకటేరు బాబు ఈళ్ళకి బలానికీ, దానికి ఏవన్నా మందులన్నా యిస్తా ఉండాలి. కానీ బాబూ! ఈళ్ళు ఎంత లంజలైనా, మా బక్తులండి! రోజూ పొద్దుటే లెగిసి, దేవుడి పూజ సేసిగాని, ఏ పనీ సెయ్యారు. అన్ని వ్రోతాలూ సేస్తారు. అందరి దేవుళ్ళకీ మొక్కుతారు. కానీ ఎందుకో కొందరు దేవాలయానికి మాత్రం ఎళ్ళరు."

"ఏం?"

"ఏవోఁ!"

"బహుశః అక్కడ తెలిసిన పాతజనం కనిపించి వెక్కిరిస్తారనేమో!"

"అదీ కావచ్చు. లేదా ఆ పూజారైనా రానియ్యడు."

"అతనెందుకు రానివ్వడు?"

"ఆళ్ళల్లో కొందరు, రేత్రేళ్ళు ఈ గుడిసెల్లోకి వస్తావుండారు. ఆళ్ళు ఇక్కడికి రాగాలేంది ఈళ్ళు గుళ్ళోకి వొస్తేనే తప్పట!"

ఇంతలో ఎవరో ఒక పోలీసు ఎదురుపడ్డాడు.

"ఒరేయ్" అని అరిచాడు.

గురువులు అదిరిపడి రిక్షా ఆపాడు.

"దొంగ నా కొడకా!" దీపవేఁదిరా రిచ్చాకి?"

గురువులు వొంగి చూశాడు. దీపం ఆరిపోయినట్టుంది.

"బాసయ్యా! ఇంతవరకూ ఎలిగే ఉంది."

"అంటే! నే నెమురుపడి వూది ఆరిపేశాన్నా లంజ కొడకా!"

"అల్లా గెందుకంటా బాబయ్యా! గాలి కారిపోయుం టాది! సూడండి బాబూ! దీపం ఇంకా ఏడిగానీ వుంది."

"ఏడిగా వుంటే నాకేట్రా, నల్లగావుంటే నాకేట్రా. నేన్చూసినపుడు లైట్లేదు. ఇయ్యి డబ్బు!

"దేనికి అని నేమండబట్టలేక అడిగాను.

ఫైను!

ఫైను మీారే కట్టుకుంటారా!

ఆఁ!

కోర్టువాళ్ళు కట్టుకో!

ఎవడ్రాడు, రూలుసు -మాటాడుతున్నాడు! ఏఁయ్ ముందు రిచ్చాదిగు అని గర్జించాడు పోలీసు.

రిక్షా దిగాను.

ఎవర్నువ్వు!

ఆర్డీవూరు కాదండి బాబయ్యా! గురువులు నన్ను రక్షించాలని మధ్య కలిగించుకున్నాడు.

నువ్వుండ్రా నాకొడకా...ఏవయ్యా ఏ వూరునీది!

చింతలూరు!

అందుకా సింతకాయలా ఎగుర్తున్నావ్? పద టేసన్కి!

నేను తయారయాను. కాని గురువులు ఒప్పుకోలేదు. పోలీసు కాళ్ళా వేళ్ళా పడ్డాడు.

బాబూ! ఆరికి మనూరి సంగత్తెల్దు. రైతుబిడ్డ-ఎలాగ ఏం మాటాడాలో తెల్దు. ఈ సారికి మన్నించి వొదిలిపెట్టెయ్యండి బాబయ్యా అని పోలీసు చేతిలో కొంత డబ్బు పెట్టాడు.

డబ్బు చేతిలో పడగానే పోలీసు నోటి దురుసుతగ్గింది.

జాగర్త! పోలీసోడితో ఎలాకోలాలు పనికిరావు. బతికి పోయావ్ ఫో అని గురువులిచ్చిన డబ్బులు జేబులో వేసుకుని పోలీసు వెళ్ళిపోయాడు.

ఎంతిచ్చావ్?

పావలాయే లెండి. కక్కుర్తి నా కొడుకులు! ఎంతిచ్చినా తీసుకుపోతారు. ఇలాగ రోజూ రేత్రిల్లు పాతికవరకూ దండుకుంటారండి. ఆళ్ళు మాత్తరం ఏం సెయ్యగల్రండి! జీతాలు తక్కువ. పెళ్ళాం బిడ్డలూ మాకంటే ఎక్కువ. అందర్నీ పోసించాలంటే, ఆళ్ళ జీతాలు సరిపోవు గదండీ! అదీగాక ఒక్క పోలీసోళ్ళే సమ్మెలు సెయ్యకూడదను. ఆళ్ళా సమ్మెలు సేసే రూలుంటే, ఈళ్ళు ఫ్రూటకి పదేసి సమ్మెలు చేసుండేవోరు. గవరనమెంటు ఈ పోలీసోళ్ళ యిసయంలో ఇదొక్కటే మంచిపని చేసేసింది. సరే తమరు కూకోండి ఎల్దాం!

కూచోలేదు నేను.

"అవును. ఇంత దూరం వచ్చాం. ఇక్కడసలేం ఝుల్లా గట్రాలేవు. ఇంకెంత దూరం వెళ్ళాలేవిటి?"

గురువులు చుట్టూ చూశాడు.

"ఓర్నాయనో సాలాదూరం వొచ్చేసినామండి. అసలు ఇది మరో వూరు. మాటల్లో పడి దారితప్పిపోయాం."

ఉస్సురన్నాను.

"ఎంత దూరం వచ్చేశావేమిటి?"

"ఓ యబ్బో ఆరేడు మైళ్ళు పైనే వచ్చేశావండి"

"ఇప్పుడెలా అయితే!"

"తమరు కూకోండి, వెనక్కి తిప్పి తీసికెళతా"

"అంటే మళ్ళీ ఈ ఆరేడు మైళ్ళు వెనక్కి తొక్కుతావా?"

"ఆరేడు మైళ్ళుండదండి. మూడు మైళ్ళు వుంటాది. తమరు కూకోండి"

కూచున్నాను, గురువులు రిక్షా ఎక్కాడు. తొక్కడం మొదలెట్టాడు.

"గురువులూ! ఇలా రోజుకి ఎన్నిమైళ్ళు తొక్కుతుంటావయ్యా"

"సరిగ్గా సెప్పలేనుగాని ఒక్కోరోజున ఏభైవస్తి మైళ్ళు పైనే తొక్కుతానండి"

"అంటే దాదాపు పాతికరూపాయలు పైనే సంపాదన వస్తుందన్నమాట మైలుకి అర్ధరూపాయి చొప్పున."

"రావటంవరకూ నిజమేగాని, ఇంటికెళ్ళేసరికి ఐదో పదో మిగులుద్దండి"

"అదేం"

"అంతదూరం తొక్కాక, వాళ్ళు పులిసిపోద్దండి. గంటకోసారి సుక్కేసుకోపోతే బతకలేవండి"

"గంటకోసారా? అంత తాగుతావా?

"ఎంత తాగినా అంతా నీళ్ళేకదండీ? అది సరయిన సారా అనుకున్నారేంటి? సగానికి పైగా నీళ్ళు కలిపేస్తారు"

"మరి ఎక్సయిజ్ వాళ్ళు వాళ్ళని పట్టుకోరూ!"

"బాబయ్యా! అన్నిటికీ మొదటికే వొచ్చి నీతేమవుద్ది అని అడుగుతారేంటండీ?"

అళ్ళకి ఈ సారా దుకాణపోళ్ళు ఎప్పటికప్పుడే ముట్ట చెప్పుకుంటూ వుంటారండి.

ఏ సారావోడ్ని చూడండి. ఏఎక్సైజోళ్ళనిసూడండి అందరికీ సొంత కొంపలూ, సొంత యాపారాలూ వుంటాయి. ఈళ్ళు ఇంతింత గడించేసుకుంటారా? కాని ఏం లాభం?

సచ్చేప్పుడు ఏం తీసికెళతారు?

మేవేం తీసికెళతావో అళ్ళూ అదే తీసికెళతారు.

మేం ఏ సొసానానికి పోతావో, అల్లు ఆ సొసానానికే వొస్తారు.

అళ్ళకీ ఆరడుగులూ, మూడడుగులూ గొయ్యే, మాదీ అంతే.

ఈమాతరం వేదాంతం తెలిసికూడా బతికున్నన్నాళ్ళు ఎందుకిలాంటి పాపాలు నేస్తారో తెలవదు.

కానీ బాబయ్యా డబ్బు ఆళ్ళు ఎలా గడించుకున్నా, ఆళ్ళకి డబ్బు నెలాగ ఖరుసు సెయ్యాలో తెలుసు. ఆళ్ళపిల్లలు డాకటేర్లు సదువుతారు,

మేస్టిర్లు సదువుతారు.

జడ్జీలవుతారు.

పోలీసు పెద్దలవుతారు!

మినిస్టీరులవుతారు.

మాకు నెలకు ఎయ్యి రూపాయలు దొరికినా, సారా కొట్లలో దిమ్మరేస్తావేగాని పిల్లల్ని సదివించవ్!

ఎందుకు?

అ సదువు ఇలవ తెలవదుగా!

తెల్సినా మా పిల్లలకి ఎవరుద్దోగాలిస్తారండి?"

అని కాసేపు రొప్పుతూ, నిషా బాగా ఎక్కిపోయి గబగబా రిక్షా తొక్కేశాడు.

వీధిచివరలో రిక్షా ఆపాడు! దిగాడు!

"బాబయ్యా! వచ్చేశాం. ఆ కనిపించే పెంకుటిల్లే రండి ఎలదాం.

నేనూ రిక్షా దిగాను.

గురువులు ముందు నడుస్తున్నాడు. నేను వెనక నడుస్తున్నాను.

వీధి చాలా సందడిగావుంది. పక్కనే కాలవ వుంది.

వీధిలో ఎలక్ట్రిక్ దీపాలు ఉన్నాయి.

అవి దేశనాయకుడి వాగ్దానాల్లాగ దేదీప్యమానంగా వెలగటంలేదు.

"మంచోడేనా!"

"సీశేదంటే సెప్పవేం! ఆళ్ళు మంచోళ్ళో, సెడ్డోళ్ళో నాకు తెల్దా! సెడ్డోళ్ళ నెప్పుడన్నా తీసుకొచ్చానా! సీతేది!"

"శంగారేంటి పిలుస్తానుండు" అని ఆ సిలిండర్‌లాంటి భారతీయ లలన కేకేసింది.

"రేటెంతో చెప్పావా!"

"లేదు"

"చెప్పలేకపోయావా!"

"ముందా సీతని చూడనియ్. ఆయనే యిస్తారు"

లోపల్నుంచి సీత వచ్చింది. గురువులు బయటకొచ్చి నన్ను లోపలికి తీసికెళ్ళాడు. కొత్త పెళ్ళికొడుకు తండ్రిలా గాకండా పాత వరుడి తమ్ముళ్ళా లోపలికెళ్ళాను.

"సీతంటే ఈ అమ్మాయేనండి" అన్నాడు గురువులు, ఎలాంటి భావమూ ముఖంలో కనిపించనివ్వకుండా.

సీత అనబడే అమ్మాయి గోడకి దగ్గరగానిలబడివుంది. పాతికేళ్ళకి యిటూ అటూలో వుండొచ్చు. ఏవయినా-1947 ఆగస్టు 15వ తేదీ తర్వాతే పుట్టిన పిల్ల. భారతదేశపు స్వాతంత్రం గురించి తెలీని పిల్ల!

ఆమెవేపే చూస్తున్నాను.

ఆమె జడని వేలికి వంకీలు చుట్టుకుంటోంది.

నేను గదిని చూస్తున్నాను.

కోలర్ నన్ను చూస్తోంది.

గోడనిండా సగం సగం గుడ్డలు విప్పేసిన సినిమా

తారల ఫొటోలు ఉన్నాయి. ఇంకా ఇంకా చిత్రకారులు చిత్రించిన నగ్నచిత్రాలూ ఉన్నాయి.

"ఎంతసేపుంటారాయన?" అంది బాబాజర్దా "నులక మంచీశ్వరి"

"ఏవండి ఎంతసేపుంటారు?" గురువులు నన్నడిగాడు.

"ఎంతసేపుంటే యెంతివ్వాలి?" అన్నాను.

"ఒకసారుంటే ఐదు, గంటుంటే నలభై" అంది బా.జ. ను. మాచీశ్వరి.

"రాత్రంతా ఉంటే?"

"వంద"

"సరే యెంత కావాలి చెప్పండి?" అన్నాను.

అదేంటి? ఉండేది నువ్వు. నువ్వు సెపితే రేటు సెప్తాం అంది బా జ ను. మంచీశ్వరి ఏకవచనంలో.

అరగంటా-గంటా మధ్య వుంటానేమో! అన్నా.

"అరగంటయినా గంటయినా నలభయ్యే" అంది వ్యాపార సరళిలో.

జేబులోంచి నలభయి తీసిచ్చాను. సిలిండర్ భారతి డబ్బు తీసుకుంది.

గురువులు బయటకు వెళ్ళబోయాడు. అతని వెనకగా నేనూ వెళ్ళాను. అయిదు పదిరూపాయల నోట్లు వాడికి చ్చాను. అయిదురూపాయలనుకున్నట్టున్నాడు. తేరిపార మళ్ళీ చూసుకున్నాడు.

"బాబయ్యా! యాభయి ఇచ్చారు!"

అవును!

ఏభై నాకెందుకు బాబయ్యా? నా రేటు ఐదే!

అలాగని నువ్వు రిక్షా యెక్కినప్పుడు చెప్పలేదుగా?

ఏభై ఇస్తావని తవరూ సెప్పలేదుగదా?

చెప్పకపోయినా అనుకున్నాను వుంచుకో!

వద్దు బాబయ్యా! అది అన్యాయం! నాకు మన సొప్పదు!

అయితే అయిదే నువ్వు తీసుకుని మిగతా నలభైఐదూ బేంకులో వేసుకో.

యెందుకు?

నీకు కష్టకాలంలో పనికొస్తాది.

ఏవనుకున్నాడో వాడో చప్పున వంగి కాళ్ళకి నమస్కారం చేశాడు!

ఛ ఛ! ఇద్దేవిటి? నీకంటే చిన్నవాణ్ని యిలా చెయ్యొచ్చా? లే?

బాబయ్యా—వాడినోట మాట లేదు. బాబూ! ఆ రోడ్డు సివర తమరొచ్చేవరకూ ఉంటాను! తమరు రాగానే తిరిగి తీసికెళ్ళి దింపుతాను" అని కళ్ళు తుడుచుకున్నాడు.

వద్దు నేను యెప్పటికొస్తానో ఏమిటో? వెళ్ళిపో?

ఆ పిల్ల నచ్చిందా? అన్నాడు గురువులు!

నువ్వు నచ్చలేదూ?

బాబు మా సిత్తరంగా మాటాడతారు, గురువులు నవ్వేశాడు.

సర్లే నువ్వెళ్ళిరా!

వాడెళ్ళిపోయాక గదిలోకి వచ్చాను! సిలిండర్ భారతీ మణి కూచోనుంది. కుర్చీలో కూచున్నా!

మంచానికి ఓ రూపాయి అంది.

మంచానికెందుకు?

"అద్దె. అదంతా రేపు వుతుక్కోకు వద్దూ?"

"నేను మంచంమీద కూచోను."

"మరెక్కడుంటావ్?" అంది ఆశ్చర్యంగా.

"కుర్చీలోనే."

"ఏటీ కుర్చీలోనే ఆపిల్ల ప్రేణం..."

"ఏం చెయ్యను. ఆమెతో కాసేపు మాట్లాడి పోతాను.

మాటాడిపోతావా? నొక్కినొక్కి అడిగింది. ఏంటి మాటాడ్తావ్?

ఆ పిల్లతో మాట్లాడాలి. నీతో కాదు.

నాతో ఎందుకు మాటాడతావూ? ఏంటి మాటాడతానో సెప్పు?

ఏదో!

ఏదో అంటే?

అప్పటి కేం తోస్తే అది.

మరి దాంతో వుండవా?

ఉండను.

అయ్యో! తమర్లాగే సాలామంది యిలాగే మాటాడ్తామని వొచ్చి, సివరికి మా ప్రేణాలమీదకి తెస్తారు. మీ మాటలూ వద్దు. మీరు వద్దు, ఎల్లెల్లు.

అదేవిటమ్మా! వచ్చిన తర్వాత కాస్త మంచీ చెడూ మాటాడుకోమా?

"మంచీ చెడూ మాటాడు కోడానికి అదేవఁన్నా నీ పెళ్ళా వఁనుకున్నావా!"

"కాదు. పెళ్ళామయితే డబ్బెందుకిస్తాను? చూడమ్మా నేనేం రాక్షసుణ్ని, దుర్మార్గుణ్ని కాదు. మీా పిల్ల కొచ్చిన బయమేం లేదు. మాటలంటే శృంగారం మాటలేగాని మరొటికాదు. అందుకేగా నువ్వు అడిగినంతా యిచ్చాను?"

"మరి మంచం రూపాయి?

"ఇంద"—రూపాయిచ్చాను.

"కాఫీ కేవఁన్నా యివ్వరా?"

"ఎంత కావాలి?"

"తవఁరి సంతోషం."

ఐదు రూపాయ లిచ్చాను. కోలర్ కళ్ళు డీజలింజన్ హెడ్ లైట్స్‌లా మెరిసాయి.

"సీతా! ఎల్లే, అ బాబుగోరు సెప్పి నట్టేను" అంది బహువచనంలో.

ఆమె బయటకెళ్ళి మంచం మీాద కూచుంది. ఫట్ పటా పట్ శబ్దం! మళ్ళీ నులక తెగిందన్న మాట.

సీతనే అమ్మాయి, తలుపు తీసి దగ్గరిగా వచ్చి, దూరంగా నిలబడింది.

"మంచం మీాద కూచో" అన్నాను.

ఆ అమ్మాయి అదోలా చూసి. మంచంమీాద నా ఎదురుగా కూచుంది.

"నీపేరు?"

"ఇందాకట్నుంచీ పిలుస్తున్నారు వాళ్ళు; విన్లేదా?"

"సీత అని విన్నాను. పూర్తిపేరు."

"పూర్తి పేరు సెప్తేగాని రారా!"

"రానని కాదు."

"మరెందుకు! మా పేర్లతో మీకేం పని. పరాయూ రోళ్ళు. ఈయాళ గంటుంటారు! పోతారు! మళ్ళీ ఈ జల మలో కనిపిస్తారా!"

"పూర్వాను బంధం వుంటే కలుస్తామేమో!"

"సరి సరి ఈ మాతరం దానికి పూరవాను బంధాలు కూడాను! ఇక్కడికొచ్చే పెతీ మొగోడూ యిదే మాటం టాడు—సినిమాలు సూసొచ్చి."

"...రేలే! పేరూ వద్దూ అనుబంధమూ వద్దు. మీ పూరు మురమండా!"

"ఎవరన్నారు!"

"రిక్షావాడు."

"వాడి మాట నమ్మాలని వుంటే నమ్మండి."

"ఏం-మురమండ కాదా!"

"మురమండే."

"ఆ పూరెక్కడుంది!"

"ఏం! ఎల్తారా!"

"మా వాళ్ళు ఉండాలి. చాలా రోజులయింది చూసి. ఇక్కడి కెలానూ వచ్చానుగా చూసి పోదామని."

"మురమండ...అనకాపల్లి... అనకాపల్లి దగ్గరుంది."

"అనకాపల్లా! అదెక్కడుంది!"

"ఆదా! అది...సిలుకలూరిపేట దగ్గరుంది,"-నన్నా మె పల్లెటైతుగానే ఆడించాలని చూస్తోంది!

"ఆఁ అవునవును. నువ్విక్కడికొచ్చి ఎంత కాలమఁయింది?"

"ఇప్పుడే రైలు దిగాను."

"నిన్న రాలేదా?"

"ఎవరన్నారు?"

"ఒక స్నేహితుడు చెప్పాడ్లే."

"ఎవర్ని చూసి ఎవరనుకున్నాడో!"

"నిజమేలే. అలాగే అయుంటుంది. నీ అమాయకత్వం చూస్తూవుంటే—మా పిన్నిగారమ్మాయి ఒకర్తి జ్ఞాపకమొస్తోంది."

"ఏటి ఆవిడ కూడా ఈ వృత్తిలోకే దిగిందా?"

"ఆఁ! కానీ ఎక్కడుందో తెలీదు. నిన్ను నేను ప్రశ్నలే అడుగుతాను గాని, ఏఁహిఁ చెయ్యనని అన్నానుగా? అందుకే. నీ ముఖంలో నా చెల్లెలు కనిపించిదమ్మా!"

"అలాగా? అయ్యో పాపం! ఆమెకి పెళ్ళయిందా?"

"అయింది. కానీ ఎవడో మోసంచేసి తీసుకుపోయాడు నీకు పెళ్ళయిందా?"

"లేదు" ఖచ్చితంగా చెప్పింది. అందులో అబద్ధం మాత్రం లేదనిపించింది.

"మరి ఈ వృత్తిలోకి ఎందుకు దిగావ్?"

ఆమె మాట్లాడలేదు.

"చెప్పమ్మా! నా చెల్లెలులాంటి దానవ్ ఒక అన్నగా అడుగుతున్నాను."

ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు తిరిగి పోతున్నాయి.

"ఏడుస్తున్నావా? చూడు! నా చెల్లెలు ఎలానూ యిక

మాకు దొరికే ఆశలేదు. ఐదేళ్ళనించీ గాలిస్తున్నాం మేం! కాని ఆమె బతికేవుందో, చచ్చిపోయిందో మాకు తెలీదు, నీకు మరో అభ్యంతరం లేకపోతే మాతో వచ్చెయ్."

"ఎక్కడికి?" భయంగా అడిగింది.

"మా యింటికి. మా చెల్లెల్లా చూసుకుంటామమ్మా.

మేం నలుగురం అన్నదమ్ములం. ఒక్కర్తే చెల్లెలు, అది వెళ్ళి పోయాక మా అమ్మ చచ్చిపోయింది. మా నాన్న మంచం పట్టేశాడు. మా పెద్దన్నయ్య సిగ్గుతో బయటకు రావడం మానేశాడు. చిన్నన్నయ్య దేశాల పాలయ్యాడు. నేను మూడోవాడిని. మా తమ్ముడు కాలేజీలో చదువుకుంటు న్నాడు. నువ్వుగాని మా యింటికి వచ్చేస్తే మళ్ళీ మా యిల్లు కలకళ్ళాడుతుంది!"

"ఒకవేళ నిజంగా మీ చెల్లెలు కూడా వచ్చేస్తే... కొన్నాళ్ళకి?"

"ఇద్దరు చెల్లెళ్ళని మురిసిపోతాం."

"కానీ నేనెలా రాగలనండి? మాకూ పెద్ద సంసార ముంది" అంది పుసుక్కున.

"ఎక్కడ?"

"విశాఖపట్నంలో."

"మరి యింతదూరం ఎందుకొచ్చావ్?"— ఆమెను నా దారిలోకి లాక్కోవాలని అడిగాను.

"ఖర్మ"

"ఏమిటది?"

ఆమె ముఖం చేతుల్లో కప్పుకుని ఏడ్చింది. నేను

ఆమె దగ్గరకెళ్ళి పక్కన కూచుని తల నిమిరాను. బావురు మంది.

"ఏడవకమ్మా. బయటవున్న ఆ పులి వింటే బావుం డదు."

ఆమె ఏడుపు స్వరం తగ్గించింది. కాని కళ్ళనించి కన్నీళ్ళు ఆగటంలేదు.

"ఆమె నీకేమవుతుంది?"

ఏమీ కాదు.

మరి యిక్కడుంటున్నావ్?

సంపాదనకోసం.

ఇలాగా?

మరేం చెయ్యగలను? ఆడపిల్లను,

మీ నాన్నగారు లేరా!

లేరు. పోయారు,

జబ్బుతోనా?

ఆఁ.

ఆయనేం చేసేవారూ?

దేశభక్తి.

అంటే?

"దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో పని చేసేవారు. అప్పుడు మా ఇంటికి ఎవరెవరో దేశభక్తులు వచ్చేవారు. ఒకసారి గాంధీగారు కూడా వచ్చారట. నెహ్రూగారు కూడా వచ్చారట, అప్పటికి

నేనింకా పుట్టలేదు" ఆమె మాటల్లో యిప్పుడు యాసలేదు. ఈ వ్యాపారంలోకి దిగాక యిలాంటి యాస నేర్చుకుని వుంటుందా?

మీ నాన్నగారి పేరు?

చెప్పింది.

నా కాయన పేరు తెలుసు. క్షణం కాదు. అయిదు నిమిషాలు నా నోట మాట లేదు.

మీ అమ్మగారి పేరు? విస్తుపోతూ అడిగాను.

చెప్పింది. నిజమే చెప్పింది.

మీ పెద్దన్నయ్య పేరు?

చెప్పింది-ఇది కూడా నిజమే!

మీ పెద్దక్కగారి పేరు!

చెప్పింది.

ఆమె జైల్లో చచ్చిపోయింది కదూ?

మీకు తెలుసా? ఆశ్చర్యంగా చూసింది.

పత్రికల్లో అప్పుడెప్పుడో ఒకసారి చూశాను...ఆమె విస్మయంతో నా వేపే చూస్తోంది. ఆ చూపు తప్పించుకుని "మీరింకా ఎందరు సంతానం?" అన్నాను,

పోగా మిగిలినవాళ్ళు ఆరుగురం.

మగపిల్లలు ఎందరు?

ఎవరూ లేరు. అంతా ఆడపిల్లలే. నాకంటే పెద్దవాళ్ళు ముగ్గురు. నా తర్వాత యిద్దరు.

మీ పెద్దన్నయ్యగారు?

ఆయన క్షయాతో పోయారు. ఆయన పోవడంతో మాయిల్లు అప్పులోళ్ళులాగేసు కున్నారు. కట్టుబట్టల్తో మిగిలాం.

వాళ్ళు బ్రాహ్మలు నాకు తెలుసు. అయినా 'మీారే వీట్లమ్మా?' అన్నాను.

వెనక బడిపోతున్న వాళ్ళం.

అదేం?

అవునండి. వెనకబడిన తరగతుల వారని, చిన్న కుల స్తుల్ని, హరిజనుల్ని, గిరిజనుల్ని, ఇంకా ఇంకా చాలామందిని వెనకబడిన కులాల వారని, కుల వ్యవస్థతో వాళ్ళకి సదు పాయాలు కలిగిస్తున్నారు. కానీ ఆర్థిక స్థితిగతులవల్ల, మను షులు వర్గాలుగా నాశనమై పోతున్నారని గుర్తించటం లేదు. వెనకబడిన తరగతుల వాళ్ళని ఉద్ధరించాలి. కానీ పద్ధతి ఇదా? రిజర్వేషన్లు అంటున్నారు. కానీ ఆ వెనక బడిన తరగతుల వాళ్ళవని, ఉద్యోగాల్లో చేరిన వాళ్ళ సర్టిఫికేట్లు చూడండి. ఎందరు తప్పుడు సర్టిఫికేట్లతో ఆ ఉద్యోగాలలో చేరిపో తున్నారో? ఆ సర్టిఫికేట్ల మీాద సంతకాలు పెట్టేదెవరు? నాయకుల మనుకునే వాళ్ళేనా? వీళ్ళేకదా నిమ్నజాతుల వాళ్ళని ఉద్ధరిస్తామనేది? కాని ఏం చేస్తున్నారు? వాళ్ళ వాళ్ళకీ, బంధువులకీ, తెలిసిన వాళ్ళకీ సర్టిఫికేట్లు ఇచ్చి-నిజా నికి అసలైన షెడ్యూల్డ్ కులాల వాళ్ళని సర్వనాశనం చేస్తున్నారు.

నువ్వేం చదువుకున్నావ్?

ఆమె మాట్లాడకుండా తలొంచుకుంది. తల అడ్డంగా తిప్పింది.

"చెప్పమ్మా. ఇంత చక్కగా విశ్లేషణ చేసి చెప్పావు! ఏమీ చదువుకో లేదంటే నమ్మగలనా?"

"ఎమ్మే చదువు తున్నాను."

"నిజమా?"

తలూపింది.

"నిజమా!" రెట్టించి అడిగాను.

"నమ్మకం లేక పోతే వూరుకోండిసార్"

"నమ్మకం లేక కాదు. ఎమ్మే చదువుతూ ఇలాంటి నీచపు వృత్తిలో...నికృష్టపు జీవితంలో...దిగావంటే..."

"చెప్పానుగా! వెనకబడి పోతున్న తరగతుల వాళ్ళ మని! వెనక బడిన వాళ్ళు యిలాంటి వృత్తులు చెయ్యడం తప్పసార్!"

"తప్పే!"

"ఎలా?"

"ఎలా ఏమిటి? తప్పే!"

"ఎనాలిసిస్ చెప్పండి. ఎకనమిక్ కండిషన్స్‌మీద—పొలిటిక్స్, పార్టీపోలసీలు ఎలాంటి మోసాలని, ఎలాంటి తప్పుడు సిద్ధాంతాలనిచేసి, వర్గ భేదాన్ని సృష్టించి పారేస్తున్నారో ఆలోచించండి. ఇక జస్టిస్ అంటారా? అదెక్కడుంది? 'ఇట్ డజ్ నాట్ యెగ్జిస్ట్. ఇట్ నెవర్ హేజ్, ఆండ్ ఇట్ నెవర్ విల్' అంటారు."

"ఆ మాటన్నది 'వేనీడయ్యార్' కానీ లోకమంతా న్యాయంగా నడిస్తే, ఒక్క రోజైనా బ్రతకలేదు" అన్నాను.

"అందుకని ఒకళ్ళనొకళ్ళు కొట్టుకు తినాలా సార్? అది మిగతా జీవరాసుల్లో అయితే ఫర్వాలేదు. ఈగల్ని సాలె పురుగు తింటుంది. సాలెపురుగుని మరోటి తింటుంది, బల్లి మిగతా పురుగుల్ని తింటుంది. పురుగులు కీటకాలని తింటాయి కానీ మనిషెందుకు మనిషిని హింసించాలి? పోనీ వాడిని చంపి తింటాడా? లేదు. హింస! హింస! హింసిం చాలి. ఈ హింసను మన జస్టిస్ మారుస్తోందా?"

"చాలా లోతుకే పోయావ్ తల్లీ. అది వదులు. అసలు నువ్వు యెమ్మే చదువుతూ ఈ పనిలోకి..."

"యెందుకు దిగానంటారు?

చావకూడదని.

మా నాన్నగారు బ్రతికినంతకాలం దేశ సేవో అంటూ దేశంకోసమే 'పని' చేసి పోయారు.

డబ్బంతా కర్పూరం అయిపోయింది.

ఇక మాకు దేశసేవ వద్దనిపించింది.

ఏదో పని చేసుకుని బతకాలను కున్నాం.

కానీ ఆడవాళ్ళం.

ఎక్కడికెళ్ళినా లంచం అడిగేవారు.

మగాళ్ళనయితే డబ్బు.

ఆడవారినయితే మానం.

అప్పుడే అదేదో సినిమా వచ్చింది.

దాన్లో ఒక అమ్మాయి తనుచెడిపోయి తన తో బుట్టు వుల్ని బ్రతికించుకుంది.

అందరూ అలాగే చెయ్యాలని ఆ సినిమా చెప్ప లేదు.

నవనాగరిక సమాజం అయిన మన పవిత్ర భారతం, సత్సంప్రదాయాలకు నిలయమైన ఈ పుణ్యస్థలి, ఈనాడు ఇంత అధోగతిలో వుందని తెలీచెప్పింది.

చూసిన జనం నవ్వారు, ఏడ్చారు, తిట్టారు. తమిళ నాడులో కొందరు బహిష్కరించారు.

కానీ మన పాలకులు మాత్రం కదల్లేదు.

అదేదో సినిమా బెద్దుకూ అని ఏదో ఎవార్డు కూడా యిచ్చేసి నట్టున్నారు.

కానీ దానివల్ల అని కాదు, ఒక నిర్ణయానికి వచ్చాను.

త్యాగమనేది మా నాన్నగారి రక్తం లోంచి మాకూ సంక్రమించింది.

నేను త్యాగం చేసెయ్యాలను కున్నాను.

ఉన్న వూళ్ళో ఈ పని చెయ్యలేంగా!

శనివారం విశాఖనించియిక్కడికొచ్చి, శనిఆదివారాలు మాత్రమే యింత సంపాయించుకుని, తిరిగి విశాఖవెళ్ళి మా వాళ్ళని బ్రతికించుకుంటున్నాను. ఈ విషయం మా వాళ్ళకి తెలిస్తే?

చంపేస్తారా!

పొమ్మంటారా!

ఏమీ అనలేరు,

పరువు మర్యాదలు పోయాయని తల బాదుకుంటారు.

దేశంకోసం యిన్ని త్యాగాలుచేసి చివరికి మామూలు "కుక్క" చావు చచ్చిన మా నాన్నగారి శవం వెంట ఎందరు మిత్రులు, శ్రేయోభిలాషులూ వెళ్ళారో తెలుసాండి!

పదిమంది.

నలుగురు మోసేవాళ్ళు, ఒక పురోహితుడు, అయిదు గురు మా దగ్గరి బంధువులు.

అప్పుడు నేను బాగా చిన్న దాన్ని.

ఇప్పుడా దృశ్యాన్ని తలుచుకుంటే ఏమని పిస్తుందో తెలుసాండి?

దేశానికి స్వాతంత్ర్యం కోసం, మూడొంతులు జీవితం జైళ్ళలోనే గడిపిన ఓ దేశభక్తుడా!

నీ గోళ్ళలో సూదులు గుచ్చిగుచ్చి ఏ రహస్యాన్నీ నువ్వు చెప్పక పోతే, లాఠీలతో కుళ్ళ బొడిపించుకున్న ఓ మనిషీ!

గవర్నర్ మీద పిస్తోలు పేల్చి నువ్వేం సాధించావ్?

అండమాన్ల జీవితమేనా?

దానికి ప్రతిఫలం ఏమిటి?

నీ పెద్ద కూతుర్ని జైల్లో పెట్టి మానభంగం చేసి చంపేశారు.

నీ పెద్ద కొడుకు గుండెలమీద కుర్చీ కోడుపెట్టి నలుగురు పోలీసులు ఎక్కి తొక్కి తొక్కి చివరికి క్షయరోగ క్రిములు యిచ్చి చచ్చిపోయేట్లు చేశారు.

నీ ఒక కూతురు వేశ్య అయింది.

నువ్వు అగ్రవర్ణంలో పుట్టిన వెధవ్వని నీ పిల్లలకి ఉద్యోగాలు లేకుండా చేసేశారు.

ఎవరో తెలుసా?

నీవాళ్ళే.

నువ్వు స్వాతంత్ర్యం సంపాయిస్తే, దాన్ని లాక్కుని, దాని అధికారంతో అందర్నీ అణగ్గొట్టేస్తున్న నీ మిత్రులే నాన్నా!"

ఏడ్చింది. నాకేమనాలో బోధపళ్ళేదు. ఆమెను ఫూరడించనా? కనికరించనా? ఏమిటి పరిష్కారం?

"చూడు సీతా"

"నా పేరు సీత కాదండి. సులోచన, ఇక్కడికొచ్చాక పేరూ వూరూ అన్నీ మార్చుకోవాలిగా...ఏమిటి చెప్పండి."

"బహుశః ఈ పరిస్థితుల్లోనే నా చెల్లెలు వుంటే ఏం చేసేవాణ్ణో తెలుసా?"

"పీక నులిమి చంపేస్తారు."

"అది సంస్కార హీనుల పని. నేను సంస్కార హీనుణ్ణంటావా?"

"లేకపోతే యిక్కడికెందుకొస్తారు!"

"నువ్వెందుకొచ్చావ్?"

"నేను బ్రతకడం కోసం కాదు. మా వాళ్ళని బతికించడానికి '

"మీ నాన్నగారు అంతపెద్ద దేశభక్తులు కదా-"

"అలాంటి వారి కుమార్తెను ఎందుకిలా సంస్కార హీనంగా బ్రతుకు తున్నావనేగా మీ ఎదురు ప్రశ్న?"

"కాదు మీకు మళ్ళీ పునర్జీవితాన్ని యివ్వాలని"

"ఎలా?"

"ఇందాక చెప్పాను. మా 'యింటికి' తీసికెళ్తాను."

"నేను రాను."

"ఏం?"

"రాలేను."

"ఎందుకని?"

"ఒకరి దయాదాక్షిణ్యాల మీద బ్రతకలేనండి. క్షమించండి—అలా అన్నందుకు."

"ఇందుకు క్షమార్పణలు దేనికిగానీ, దయా దాక్షిణ్యాలన్నావే, ఇప్పుడు మాత్రం ఎవడెవడో యిచ్చిన డబ్బు మీద బ్రతకడంలేదా?"

"లేదు. వాళ్ళ డబ్బుకి ప్రతి ఫలంగా, వాళ్ళకి నా శరీరాన్ని యిస్తున్నాను."

"అలాగే మా చెల్లెలు లేని ప్రేమను, మమకారాన్ని మా కివ్వమ్మా!"

"సారీసార్! ఎందుకో అలా చెయ్యలేను."

"ఎందుకు చెయ్యలేవు!"

"మీరు నన్ను చెల్లెలిగా చూసుకోగలరేమోగాని, నేను మిమ్మల్నెవర్నీ అన్నలుగా భావించుకోలేనుగా?"

"ఎందుకు భావించు లేవమ్మా?"

"మీకున్న భావం నాకు వుండదు, రాదు" అంది.

"సరే పోనీ మీ విశాఖ అడ్రస్ యివ్వగలవా!"

"ఎందుకు!"

"మీకు నెలనెలా యింతని డబ్బు పంపుతాను. ఈ వృత్తి మానెయ్."

"ధర్మం తీసుకోమంటారా!" అంది అదోలా నవ్వుతూ.

"అది ధర్మంకాదు. నిన్ని వృత్తినించీ, రొచ్చు జీవితం నించీ తప్పించాలని."

ఆమె చాలా సేపు మాటాడలేదు.

"ఏమంటావ్!"

"సారీ సార్."

"సరే అయితే అడ్రస్సయినాయివ్వు."

"వద్దు. అది మరింత బాధాకరం."

"నేనేం ఈ విషయాలు బయట పెట్టను."

ఆమె వేదాంత ధోరణిలో నవ్వింది.

"బయట పెడతారని భయమేవుంటే, మీకీ నిజాలు చెప్పేదాన్నా!"

"మరెందుకు చెప్పవ్!"

"చెప్పలేను. అంతే."

"అంటే చెప్ప వన్న మాట!"

"చెప్పలేను అన్నదానికీ, చెప్పను అన్న మాటకీ చాలా తేడావుంది సార్."

"సరే అయితే వెళ్ళిరానా!"

"ఏమిటి వుండరా!"

నేనందుకు రాలేదు!

ఆమె నావేపు విచిత్రంగా చూసింది.

మరి ఎందుకొచ్చారు?...అసలు మీరెవరు?

నిజం చెప్పనా? అబద్ధం చెప్పనా

నిజం చెప్పమంటే ఏం చెబుతారు?

చెప్ప నంటాను.

ఏం?

చెప్పకూడదు.

మీరు...మీరు రచయితలా!

కాను.

జర్నలిస్టులా?

ఉహూ.

మరి?

అడగొద్దన్నానుగా?

సరే అబద్ధం ఎలా చెప్తారో చెప్పండి.

నిన్ను తనివిదీరా అనుభవించడానికి వచ్చిన విటుణ్ణి.

కరక్ట్. ఇక మీరు నిజం చెప్పొద్దు, మీరెవరో తెలిసి పోయింది.

ఎవర్ని?

నిజమూ చెప్పను అబద్ధమూ చెప్పను.

నేను లేచాను.

ఆమె లేచి నా కాళ్ళకు నమస్కారం చేసింది. ఛప్పున ఆమెను లేవనెత్తాను.

ఏమిటమ్మా ఇది!

తండ్రిలాంటివారు నమస్కారం చేయటం తప్పండి!

నేనిక అక్కడ ఉండలేక పోయాను. వెళ్ళిపోతూ ఆగాను.

త్వరలోనే విశాఖవస్తాను. మీ ఇంటికే వస్తాను. మాటాడతాను.

ఆమె చిరునవ్వు నవ్వింది.

నా అడ్రస్ మీకేం తెలుసు!

ఈతరంవారికి మీ చిరునామాలు లేకపోవచ్చు. కానీ మీ నాన్నగారికి ఉందిగా!

ఆమె గతుక్కుమన్నట్టు గుర్తించాను.

ఆయన్ని ఎప్పుడో అంతా మరిచిపోయారు.

"కానీ జెయిలు గోడలు మరిచిపోలేదు. డాబాగార్డెన్ మర్చిపోలేదు, యూనివర్శిటీ మర్చిపోలేదు. సముద్రపుటొడ్డు మర్చిపోలేదు. అండమాన్ల జెయిలుమర్చిపోలేదు. హైకోర్టుమరవదు. సుప్రీంకోర్టు మర్చిపోదు..."

మా ఇల్లు డాబా...డాబాగార్డెన్‌లోఉండేదనిమీకేం తెలుసు!

"మీ నాన్నగారు ఈనాడు బ్రతికుంటే దేశానికిరాష్ట్రపతి అయ్యేవారు తెలుసా!"

ఆమె నా ముఖంలోకి చూసి వలవలా ఏడ్చేసింది.

ఆమెనుదగ్గరగా తీసుకున్నాను. తల నిమిరాను.

"పిచ్చితల్లీ! పులి కడుపున మేకపుట్టదమ్మా! మీనాన్నగారి గురించి చాలా హిస్టరీ పుస్తకాలలో ఉన్నాయి. నీదీ

రేపు పుస్తకాలలోకి ఎక్కుతుంది. వేశ్యగా కాదు త్యాగ మయిగా."

ఆమె కళ్ళనించి కన్నీళ్ళు కారుతూనే ఉన్నాయి.

"వెళ్ళొస్తానమ్మా. త్వరలోనే విశాఖ వస్తాను. రామ లింగశాస్త్రిగారి అమ్మాయి ఇల్లెక్కడ అని అడగనులే. యూని వర్శిటీలో ప్రొఫెసర్‌గా, హైకోర్టులో ఎడ్వకేట్‌గా రెండు నెలలే ఉన్నా మొత్తం బ్రిటిష్ ప్రభుత్వాన్నే గడగడలాడిం చిన సింహస్వరూపుడుగా గవర్నర్‌ని చంపబోయి పట్టుబడి అండమాన్లలో దిక్కులేని చావు చచ్చి, దేశానికి స్వరాజ్యా న్నిచ్చిన దేశభక్తుడిగా, గాంధీగారి అహింస సిద్ధాంతాన్నీ, ఆయన ఆస్తికత్వాన్నీ ఎదిరించిన మహా మేధావిగా..."

ఆమె ఏడ్చేసి నా నోరు మూసేసింది! ప్లీజ్! ప్లీజ్! ప్లీజ్! ఈ విషయం తెలిస్తే ఇక్కడికి ఇక రాలేను. నాకిక ఆదా యమూ ఉండదు. మీకు దణ్ణం పెడతాను. వెళ్ళిపోండి"

నేను ఒకడుగు వేశాను.

"వెళ్ళిపోతున్నారా?"

వెళ్ళిపొమ్మన్నావు కదమ్మా!

"అవును వెళ్ళిపొండిసార్. విష్ యూ ఎవ్విరి సక్సెస్ అని చేతులు జోడించింది.

బయటికి తలుపులు తెరచుకొని వచ్చాను.

అరుగుపైని మంచంమీద కోడ్‌కోలర్ నిద్రపోతోంది. చప్పుడు విని లేచి కూచుంది.

పటా పటా పటా!

మరోకొన్ని నులకతాళ్ళు తెగాయన్నమాట!

ఎల్లిపోతున్నారా?

ఆ.

కాఫీకి డబ్బు లివ్వరూ?

గుమ్మాన్నానుకుని సజలనేత్రాలతో సులోచన నిల బడివుంది.

అయిదురూపాయలనోటు యిచ్చాను.

చీకట్లో కూడా నోటు సైజుని బట్టి దాని విలువను కని పెట్టేసింది.

"బాబుగారూ! నిజంగా దేవుడు ..బాబూ మందే వూరన్నారు?" అని చేతులు జోడించే ధోరణిలో అంది.

"ఏవూరో తెలీదు. ప్రస్తుతం ఈవూరు. మీఅమ్మాయి చాలా యోగ్యురాలుసుమా! జాగ్రత్తగా చూసుకో"

ఏ అమ్మాయి?

అదిగో సు . సీత!

"అవును బాబూ! మా యోగ్యురాలు, దరిద్రగొట్టు దాన్ని నా కడుపున పుట్టిందిగానీ, ఏ మారాజుల ఇంట్లోనో పుట్టుంటే మహారాణి అయ్యేది"

మారాజులింట్లో పుట్టినవాళ్ళంతా మహారాణులవరు తల్లీ! చిరునవ్వుతో అన్నాను

ఎందుకవరు?

"రోజులు మారిపోయాయి. రాజులు మారిపోయారు. జమీలు లాక్కుంటున్నారు ..మర్నేను వస్తాను" అనితిరిగి సులోచన దగ్గిర కెళ్ళి "వెళ్ళొస్తా సులోచనా! నిజానికి నాకు ఏ చెల్లెలూ లేదు. నీనించి నిజం తెలుసుకోవాలని అలా కట్టు కథ చెప్పాను" అన్నాను మెల్లగా.

ఆమె చిరునవ్వు నవ్వింది. తెలూపింది. మీారు అబద్ధమే

చెపుతున్నారని తెలిసినా, నేను నిజమే చెప్పానుసార్! మీ రెవరో, ఏమిటో అన్నీ మీ మొదటి మాటలోనే గ్రహించేశాను." అందామె మరీ మెల్లగా.

చెప్పు ఎవర్ని?

విశాఖలో చెప్తా- బ్రతికుంటే.

నేను ఆమె వేపు సాలోచనగా క్షణంచూసి తలూపి వెళ్ళలేక వెళ్ళలేక వెళ్ళిపోయాను.

బయట రిక్షావాడు, రిక్షాలో కునుకుతున్నాడు.

వాడిని లేపకుండా ముందుకి నడిచాను. ఇంకా చాలా ఇళ్ళు ఉన్నాయిగా?

కానీ అడుగులు ముందుకు పట్టంలేదు. సులోచనే సులోచనే.... సులోచనే- తలలో తిరుగుతుంది.

రామలింగేశ్వరశాస్త్రిగారు ఎలాఉండేవారో నేను స్వయంగా చూడలేదు. ఫోటోలో మాత్రం చూశాను.

ఆనాడు ఆంధ్ర చాలా మందకొడిగా ఉండేది. స్వాతంత్రోద్యమంలో పంజాబ్ లో లాగా, బెంగాల్ లోలాగా మహారాష్టలోలాగా తీవ్రవాదులూ లేరు. మితవాదులూ లేరు. అయినా ఆంధ్రకేసరి ఆంధ్రరత్న అలూరు సీతారామరాజు లాంటి వారెందరో లేచినా ఉద్యమం చాలా పల్చగ ఉండేది. వాటికి ప్రచారమిచ్చేవాళ్ళు లేరు.

కాంగ్రెస్ కి త్రివర్ణ పతాకాన్ని దిద్దింది తెలుగువాడు.

దాని చరిత్ర రాసిందీ తెలుగువాడే.

అయినా ఎందుకో ఈ ప్రాంతానికి రావలసినంత గుర్తింపురాలేదు.

బహుశ తెలుగువాళ్ళు హనుమంతుల వారంతటి బలాఢ్యులయినా హనుమంతుడిలాగే పొగిడితేనేగానీ విజృంభించరు. ఎప్పుడూ రామ నామ స్మరణే! వాలి, సుగ్రీవులూ తెలుగువారే (నట) అందుకని తెలుగుజాతిలోనే ఈ అన్నదమ్ముల పోట్లాట ఈనాటికీ పోలేదంటారు- వ్యంగ్య రచయితలు. ఉత్తరాది రాముళ్ళ భజనే వీళ్ళ కెప్పుడూ.

సులోచన మళ్ళీ గుర్తొచ్చింది.

ఆ ముఖంలో ఎంత సౌకుమార్యం ఉంది. ఎంతగాంభీర్యం! ఎంత తీవ్రత. ఎంత శాంతం మాటలలో యెంత సంస్కారం.

సంస్కారం యెక్కడికి పోతుంది? ఎంత చెడిపోయినా- తలిదండ్రుల రక్తం కొంతయిన్నా సంతానంలో ఉంటుంది.

అలాగని అందర్లోనూ ఉంటుందనికాదు. ఉండే అవకాశాలు లేకపోలేదు.

ఆమె దగ్గరికి వచ్చేవాళ్ళందరితోనూ బహుశ యాసగానే మాటాడుతుంది, బహుశ ఏమిటి? యాసే మాటాడాలి లేకపోతే ఒక వాక్యంలోనన్నా ఆమె సంస్కార నిధి బయట పడిపోవచ్చు! కానీ ఈ యాసకి ఆమెకు సహజంగా వున్న సంస్కారానికీ పొత్తుకుదరదు. నేనొకచిన్న విసురువిసిరేసరికి,తన మొత్తం జీవితాన్నే చెప్పేసుకుంది. ప్రస్తుతం తను వుంటున్న బ్రతుక్కి——తనుండాల్సిన జీవితానికి రాజీ కుదరక అలా చెప్పేసుకుంది.

అందరికీ అలా చెప్పుకోగలదా?

బహుశ నా ముఖం మాట తీరూ చూసి, మొదటే నేను విటుణ్ని వేశ్యాలోలుణ్ని కాదని కనిపెట్టేసింది. లేక పోతే అంత నిజాయితీతో జీవితాన్ని చెప్పేసుకోగలదా?

నేను జన్మతః బ్రాహ్మణ్ణి కాదు. కింద కులాలకి సంబంధించినవాడినీ కాను. నాకులం ఏమిటో నేనెప్పుడో మర్చిపోయాను. కానీ సంఘంలో జరుగుతున్న పెద్దలు జరిపిస్తున్న నాటకాలు చూసేకొద్దీ కింది కులాల వారిమీదే సానుభూతి కలిగేది గాని, బ్రాహ్మలనే నాశనం చేస్తున్నారూ, ఆ జాతి త్వరలోనే నామరూపాలు లేకుండా కోట్ల ఏళ్ళక్రితం భూమ్మీద తిరిగిన భారీ జీవుల్లానే నాశనమైపోతుందనే భావమే కలిగేది కాదు.

ఇన్నాళ్లూ బ్రాహ్మలనే అగ్రవర్ణస్థులు మిగతావారి మీద అధికారం చెలాయించేవారు. అందువల్ల వాళ్ళను అణచాలని ఈ పెద్దలంతా ఆన్ కాన్షస్ గానో కాన్షస్ గానో అనుకొని ఈర్ష్యతో ఈసడింపుతో ఆగ్రహంతో వారిని చంపేస్తున్నారా బ్రాహ్మలంటే ఒక కులం కాదని వేదం చెపుతోందట.

యం కామయె తం తమ్ ఉగ్రంకృణోమి తం బ్రాహ్మాణం తమ్ ఋషి, తం సుమేధామ్

ఏ వ్యక్తికి దైవదత్తమైన సమ్యగ్ దృష్టి వైజ్ఞానిక పరిపుష్టి విద్వత్తు వుంటాయో అతడే బ్రాహ్మణుడు, ఋషి యోగి- అని ఋగ్వేదం ఘోషిస్తోంది.

వర్ణవ్యవస్థ యెప్పుడయితే బాగా ఏర్పడి పాతుకుపోయిందో బ్రాహ్మణ్యం జన్మకి సంబంధించిపోయి వేదాలు చెప్పిన వాక్కు మూలనపడిపోయింది.

హిందువులు యెంత మోసాలూ, దుష్కార్యాలు చేసినా వాళ్ళ రక్తంలో ఆధ్యాత్మికతత్వం కరడుగట్టుకు పోయింది.

చివరికి నాస్తికులమని చాటుకునేవాళ్ళు కూడా చాలా మంది పైలోకాలు ఉన్నాయా అనే భ్రమకు లోనయిపోతు న్నారు.

ఆధునిక విజ్ఞానంమాత్రం పై లోకాలు ఉన్నవని పరిశోధిస్తుంది.

పైలోకంలో ఏముందో తెలీదు యెవరికీ.

ఇప్పుడు సైన్స్ పై లోకాలని అన్వేషిస్తోంది.

మనిషికి సుఖం కావాలి,

ఆనందంకావాలి,

ఆరోగ్యం కావాలి.

ఇవన్నీ ఇప్పుడు డబ్బుతో కొనుక్కోవచ్చని అనుకుం టున్నారో యేమో.

ఆ ఊహాలోకాల్లోకి వెళ్ళాలంటే

ఆ కిటుకులు ఈ బ్రాహ్మలనేవాళ్ళు వల్లించే మంత్రా లలో ఉన్నాయనీ,

ఉంటవనీ,

ఉండవచ్చుననీ,

నమ్ముతూ నమ్ముతూ,

నమ్మలేక నమ్ముతూ.

నమ్ముతూ నమ్మలేక.

ఎందుకయినా మంచిదని ఆ బ్రాహ్మణుల దగ్గరకే వెళ్ళి పిలుస్తున్నారు.

వాళ్ళ మంత్రాలతో తిన్నగా పైకెళ్ళి దేవుణ్ణో లేక అక్కడ యెవరుంటే వాళ్ళనో,

లేక ఏదుంటే దాన్నో,

అర్థించి ప్రార్థించి

"జన్మ జన్మలకూ మాకు సుఖాన్నే (డబ్బునే) ఇవ్వ" మని అడుక్కోవచ్చన్నే భావం వాళ్ళ రక్తంలో ఉండిపోయింది

శారీరకంగా కష్టపడి పనిచేసేవాడిమీద మనిషికి సానుభూతి కలగొచ్చు.

కానీ కేవలం మంత్రాలతో తంత్రాలతో పైలోకాలున్నాయి దేవుడు ఉన్నాడు. పూజలు చేస్తే పుణ్యం చచ్చినవాళ్ళకి పుణ్యలోకాలు వస్తాయి—అని బ్రాహ్మలు అంటూంటే మిగతా ఇప్పటి జనానికి క్రమంగా వాళ్ళమీద అనుమానం పుట్టడం సహజం.

అనుమానం అసహ్యానికి,

అసహ్యం, అసూయకి-

అసూయ ద్వేషానికి-

ద్వేషం కసికి-

కసి కోపానికి—

కోపం ప్రతీకారానికి

ప్రతీకారం అణగదొక్కడానికి దారి తీస్తుంది.

చక్రవర్తులూ, రాజులూ, రారాజులూ జన్మజన్మలకీ ఆ

సీట్లనే (సింహాసనాలనే) అంటిపెట్టుకుని అధికారం చలాయించాలనే ఆశతో వీళ్ళని చేరదీశారు-అనాడు.

వీళ్ళు, రాజుల్నీ ధనవంతుల్నీ మంత్ర తంత్రాలతో దీవించి రత్నాల రాశులూ అగ్రహారాలూ మడులూ మాన్యాలూ కొట్టేసేవారు. దానిమీదే ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారని కోపం ఇప్పుడు కొందరికి పట్టుకుంది.

ఆ రోజులు పోయి కొంతవరకూ దేవుడనే దాన్ని నమ్మడం తగ్గిపోతూ అందరు మనుషులూ సమానమే అనే వాదం బయలుదేరగానే- కొందరికి- బ్రాహ్మలమీదకోపం వచ్చేసింది.

దాంతో వీళ్ళని అణగదొక్కాలి అనే వాంఛ— వాళ్ళకి తెలీకుండానే వాళ్ళల్లో పుట్టుకొచ్చింది.

వేదం పలికినట్టు ఎవరు జ్ఞానులో వాళ్ళే బ్రాహ్మలు అన్న మాట కాస్తా కులంపరం అయింది.

రాజులు పోయి రాజకీయాలు మారి కీలు చేతుల్లో పడగానే వీళ్ళ ఈర్ష్యలు పైకి లేచాయి. ఫలితంగా బ్రాహ్మలు నాన్-బ్రాహ్మలు అని విడిపోయి, ఒకరంటే ఒకరికి పడని పరిస్థితి ఏర్పడిపోయింది. అసూయ, ద్వేషాలు రెండు వర్గాలకి లేచిపోయాయి.

దాంతో బ్రాహ్మలనే కులంవారు, ఫస్టుక్లాసులో ఫస్టు క్లాసునపాసై, ఆపాలకులే ఇచ్చిన బంగారు పథకం పొందినా, గుమాస్తాలుగా కూడా కాలేక పోయారు. కాలేక పోతున్నారు.

వీళ్ళవల్లే, కింది తరగతుల వాళ్ళు 'నాశన'మవుతున్నారని, కింది తరగతుల వాళ్ళని పైకి తీసుకొచ్చేందుకు పథకాలు వేశారు. వారికి అన్నిటిలోనూ రిజర్వేషన్లు మొదలు పెట్టారు.

కానీ అదే సమయంలో, [అదే మానవ జాతిలో] ఒక వర్ణాన్ని మెల్లమెల్లగా వెనకబడిన కులాలవారిగా మార్చి పారేస్తున్నారని గుర్తించటంలేదు.

విజ్ఞానానికి విలువ పోయి, కింది కులాలవారిని [నకిలీ] సూత్రాలతో విజ్ఞానవంతులు చెయ్యాలని ప్లానులు మాత్రం వేస్తున్నారు?

ప్లానులు మాత్రమే!

కానీ క్రియ ఆచరణ ఏది?

అయినా ఈ పాలకుల్లో చాలా చాలా మంది దేవుణ్ణి కొలుస్తూ, వీళ్ళ మంత్రాల వల్లింపుతోనే పునీతులవుతున్నారు!

జ్ఞానానికి విలువలేని దేశం ప్రపంచంలో ప్రస్తుతం ఇదొక్క దేశమేనేమో!

నడుచుకుంటూ రిక్షా దగ్గరను వచ్చేశాను!

రిక్షావాడు మాంచి నిద్రలోవున్నాడు. వాడికి నిద్రాభంగం చెయ్యకండా, ఇంకా ముందున్న 'ఇళ్ళ' వేపు కదిలాను.

సన్నగా వుంది సందు. సందులో దీపాలులేవు. గుడిసెల ముందు కిరసనాయిలుదీపపు బుడ్డీలు వెలుగుతున్నాయి.

గుడిసెలకి మరికాస్త ముందు, రెండు వేపులా రాంబాబు గారూ, వెంకటేసులుగారూ 'సోదరీ సోదరీమణులారా, అని సంబోధించే, సోదరీమణులు నిలబడి వున్నారు. సోదరులు ఇటూఅటూ తిరుగు తున్నారు.

తిరుగుతున్న సోదరుల్ని, సోదరీమణులు ఆహ్వానిస్తున్నారు-కాదు పిలుస్తున్నారు.

"అబ్బాయిగారూ! ఇదిగో మాట."

ఇటుగో ఇట్టా రండి.

అయ్యగారూ! సిన్న మాటినండి.

అందరూ ఒకేలా, ఎక్కాలు అప్ప చెప్తున్నట్టు—అప్ప జెప్తున్నారు. ఒకే యూనివర్సిటీలో, ఒకే రకం సిలబస్‌తో ఒకే మాస్తరు విద్య నభ్యసించినట్లు!

కొందరు సోదరులు ఆగుతున్నారు.

కొందరు తచ్చాడుతున్నారు.

కొందరు ఎవరన్నా చూస్తారని, వీధి చివర్లో ఏదో పనున్నట్టు పోతున్నారు.

కొందరు బీడీలూ, సిగరెట్లు, చుట్ట వెలిగించే నెపంతో ఆగి, పక్కకి చూస్తున్నారు. అగ్గిపుల్ల చేతి వేళ్ళకి చుర్రు మనగానే పారేసి, మెల్లగా మరో గుడిసె ముందాగి, మరో సారి అగ్గిపుల్ల గీస్తున్నారు.

కొందరు- అందరు సోదరీమణుల్ని పలకరిస్తున్నారు.

కొందరు సోదరులు. పలకరించలేక పోతున్నారు!

ఆగినవాళ్ళు రేట్లడిగి, బేరాలు ఆడుతున్నారు.

కొందరు బేరం కుదిర్తే గుడిసెలోకి గబుక్కున దూరి పోతున్నారు!

కుదరకపోతే, పోతున్నారు, ముందు ఇంకా చవకవి దొరకచ్చని!

పోతున్న సోదరుల్ని- ఏలెయ్యని ఓటర్లని తిట్టుకునే అభ్యర్థిలా—తిట్టుకుంటున్నారు—సోదరీమణులు.

కొందరు గుడిసె బయటకొచ్చి 'అర్ధ రూపాయిచ్చి అర్ధగంట పేణం యిల నిల్లాడించేసేడు దొంగసవాఁదిగోడు. రాడీ సచ్చినోడు' అని తిట్టుకుంటున్నారు.

కొందరు మళ్ళీ పౌడరు అద్దుకుంటున్నారు. కాటిక పెట్టుకుంటున్నారు. జడ త్వరతర్వగా వేసుకుంటున్నారు. పువ్వులు సర్దుకుంటున్నారు. చీరల్ని ఛాతిమీద సగానికే వొదిలి యెగ్జిబిట్ చేస్తున్నారు, సైజుల్ని!

ఇద్దరు-ఎదురెదురు గుడిసెల సోదరీమణులు బండ బూతులు తిట్టుకుంటున్నారు.

వచ్చిన బేరగాడు అనుభవశాలైతే నిలబడి వింటున్నాడు.

పిరికివాడైతే పారిపోతున్నాడు...పోలీసులొచ్చి పట్టుకుపోతారని!

రాడీ అయితే, యిద్దర్నీ నానా తిట్లూ తిడుతున్నాడు!

ఖరోడా రాడీ అయితే, ఇద్దరూ—ఎవరి గుడిసెల్లోకి వాళ్ళు పారిపోతున్నారు- చితగ బాదేస్తాడని లాగుంది!

దుకాణాల దగ్గర తచ్చాడే జనాభా లెక్ఖే లేదు!

బీడీలు కొంటున్నారో, షోడాలకే వచ్చారో, 'టీ'లే ఆర్డరుచేశారో—అక్కడే నిలబడో, కూచునో వీధి గుడిసెల ముందున్న సోదరీమణుల్ని చూసేసుకుంటున్నారు.

బైతులాంటి రైతుగారినైనా నాకు నోరెండిపోయింది. ఒక షోడా కొట్టు దగ్గర కొచ్చాను.

షోడాలు కొట్టే సోదరుడు బక్కగా, నల్లగా పొడుగ్గా గెడకర్రలా వుంటే, దుకాణంలో కూచున్న సోదరీమణి, అన్నవరం కొండలా వుంది,

ఆమె కూడా ఈ 'వ్యాపారం' చేస్తుందా? లేక ఈ వ్యాపారం చేసే వాళ్ళమీద బతుకుతుందా?

"షోడాలు అయిపోయాయి. సిట ఉండండి పట్టి తెస్తా' నని వెదురుగర్ర దుకాణం వెనక్కిపోయింది.

ఇంతలో బంతిపూలు పెట్టుకున్న ఓ సోదరీమణి దుకాణం దగ్గరకొచ్చింది.

"ఓ స్ట్రాంగు టీ కలుపు నారాయణమ్మా" అంది.

నారాయణమ్మ అనబడే అన్నవరం కొండ "ఓ సిట వాగే! నాయుడు బావ సోడాలు వస్తున్నాడు. అడొచ్చి టీ కలుపుతాడు" అంది,

"ఏం నువ్వు! కలపకూడదా?" అని ఆ బంతిపూల సోదరీమణి అంటుందేమో; అనుకున్నాను.

కానీ ఆమె అనకుండా లే! లే! లే! లే నా రాజా నువ్వు లేసిపోతావా? నన్ను లేపమంటావా?" అని ఆమే కాళ్ళమీద లేచిపోతూ, అతి సుందరంగా గందర గోళంగా పాడేస్తోంది.

పాడుతూ పాడుతూ నన్ను లేపెయ్యడానికి తెగ శ్రమించిపోతోందా సోదరీమణి!

ఇదోరకం ట్రిక్కా? అనుకున్నాను.

ఆమె ఏ రకం జంతువా? అని గుర్తు పట్టేందుకు ప్రయత్నిస్తున్నాను.

కోతిలోంచి మనిషి పుట్టాడని కదూ అంటారు!

బహుశః కొన్ని కోతులు బాగా 'ఎదిగి' పోయి వుండొచ్చు.

కొన్ని 'ఎదుగుతున్న' పరిణామ క్రియతో వుండొచ్చు.

అలాంటి పరిణామ క్రియ, యిప్పుడే ప్రారంభమైన వానర సు కన్యేమో అనుకున్నాను.

ఎదురు కర్ర నాయుడు బావ సోడాలు తెచ్చాడు.

ఒకో సోడా కొట్టాడు. బతుకులో ప్రమోషన్ లేని ప్రస్తుత భారత జాతిలాగ అది తుస్సుమంది.

బైతురైతునైన నేను తుస్సుమన్న 'నీటిని' తాగుతున్నాను.

ఎదురు గెడ నాయుడు బావ, [వా]నర సోదరీమణి వేపు చూసి-

"ఏంటీయాల టీ తాగుతున్నావ్! బేరాలు లేవేంటి" అన్నాడు.

"బేరాలెందుకు లేవూ? కాని సచ్చినోళ్ళు బేరాలాడ్తున్నారు. ఆ సాయిత్రిరి లేదూ, అది, ఆమ నా దగ్గర బేరవాఁస్తుంటే, అట్టే ఎగరేసుకు పోతోంది ముండ! ఈ

వొచ్చిన సచ్చినోళ్ళకి, వాళ్ళకాక తీరాలి గాని, ముఖం సూడ్రు" అంది వానర సోదరి బాధగా.

"నువ్వూ నాన్ని పడగొట్టాలంటే నీ రేటూ తగ్గించెయ్యో!" నాయుడు బావ ఉచిత సలహా పారేశాడు.

"ఆఁ ఆఁ. నువ్వూ ఈ యాపారంలోకి దిగు. తెలుస్తాది! ఇల్లాగ తగ్గింసావంటే, సివరికి మనమే ఆ సచ్చినోళ్ళకి ఎదురిచ్చి...కోవాలి" అని. పచ్చి బూతు విసిరింది.

బూతు వినగానే సోడా తాగుతూ పొలమారాను. నెత్తిమీద రెండు చరుపులు చరుచుకున్నాను.

"అయినా ఈ బేరాల్తగ్గి పోడానికి అది కాదు కిటుకు, ఎదవ సినీమాలు వొస్తూ, రెంట్రోజులాడి పోతున్నాయ్! ఇకాటి కోసం ఎవరొస్తారు? పకూ్కరి జెనం, అసలే రాటం మానేసినారు. పాతడొక్కు సినీమాలు వేస్తావుంటే, వలకొద్దీ వస్తా వున్నారుగాని, అయ్యి సూట్టానికొచ్చే వోళ్ళంతా ఆణ్ణోళ్ళే!"

"అయితే ఆడ బేరాలు మొదలెట్టు" నాయుడు బావ విశ్లేశాడు.

"నీ ఆగిడియా బాగుంది నాయుడుబావా! ఆ యాపారం నువ్వే పెట్టు" అని టీ తాగేసి కసిగా వుంది! ఆఁ హాఁ మా కసిగా వుంది! కలవక కలవక కలుస్తేనే కస్స్న మంటుంది...కస కస మంటూ బిసబిస మంటూ కస్సున మాటాది" అని పాడుకుంటూ, బైతులాంటి నా వేపు ఓ చూపొకటి విసిరి, గెంతుతూ పోయింది.

బైతు రైతులాంటి నేను విస్తుపోయాను!

బేరాల్లేక, బతుకూ లేకా, బువ్వాలేక ఎండిన ఈ షోడరీ మణుల్లో, యింత ఎగిరే ఉత్సాహం ఎక్కణ్ణుంచి వస్తోందో!

అది వాంఛల ఉత్సాహం కాదు!

మగవాడితో కులికే ఆనందపు ఉత్సాహం కాదు!

సెక్సోద్రేకం కాదు!

నరాలు ఒక్కసారిగా బిగుసుకొని, ఒక్కసారిగా సడలి పోయినప్పుడొచ్చే లైంగికోత్సాహమూ కాదు!

డబ్బులు తెగ సంపాదిస్తున్నామనే ఉత్సాహమూ కాదు!

రోగాల్లో ప్రతీ రక్తకణం, ప్రతీ జీవకణం కుళ్ళిపో తున్నా, ఈ ఉత్సాహం వీళ్ళ కెక్కణ్ణుంచి, ఎలా వస్తోంది!

బహుశః ఒళ్ళంతా కుళ్ళి కృశించి పోయినా; మెదడు లోని జీవకణాలు 'దెబ్బ' తినవేమో?

ఆ మెదడులో ఆరోగ్యంగా వుండే సెల్సే వీళ్ళకి సంతో షాన్నీ, ఉత్సాహాన్నీ కలిగిస్తున్నాయా?

లేక వాళ్ళ మనసులోనే ఆ ఉత్సాహం వుందా?

షోడా తాగేశాక, నాయుడు బావ దుకాణం ముందే వీధిని చూస్తున్న నన్ను. ఏ 'బేరగాణ్ణో' అనుకుని—

"ఏమా దేవూరయ్యా?" అన్నాడు.

"విశాఖపట్టణం"— అనేశాను.

ఇందాక అదేదో మారు పేరు చెప్పి, మర్చిపోయి, విశాఖ పట్నాన్ని స్వగ్రామం చేసేసుకున్నాను.

"ఇపాక పట్నమేనా లేక పకూర్కరు వెడన్నానా?"

"గాజువాక" అన్నాను

"అక్కడేంటి పని?"

"ఎవసాయం"

"ఇంత దూరవొచ్చారేం?"

"పనుండి"

"మరి ఈ ఈది కొచ్చారేం?"

"ఊరికే" అన్నాను.

"ఊరికేనా?" అని నవ్వి నట్టున్నాడు. నవ్వేసి "ఈ ఈదికి వూరికే ఎవురూ రారు...అయ్యా! నువ్వు వయసు మీరోన్నడిలాగ కనపడ్తన్నారు. ఇది మంచిది కాదు. ఆ కాల వవతల ఓ యిల్లు వుంది. దాంట్లో మంచోళ్ళున్నారు. అక్కడి కెళ్ళండి"

ఈ ఉచిత సలహాకి ఏమనాలో తెలీక, క్షణం మాట్లాడలేక పోయాను.

"ఎక్కడ?" అన్నాను చివరికి.

"ఆ కాలవవతల, అదిగో సినిమా ఆలు కాపడ్తా వుందా? దాని పక్కన మేడుంది. ఆ మేడ పక్కన ఈది వుంది. ఆ ఈదిలోకి ఎల్తే శివాలయవుంది. ఆ శివాలయం పక్కనున్న మేడే!"

ఇంతలో నారాయణమ్మ కలిగించుకుంది.

"ఏంటా మాట్లు? ఇక్కడ బేరాలు చూత్తావా? బోకరు పనే సేత్తావా?"

"ఏంటేటి బోకరు పనా! నేనెప్పుడన్నా సేసేనటే! ఆ బాబెవరో తెలవక యిటొత్తే ఇది మంచిది కాదని సెప్తున్నా, మల్లా బోకరూ గీకరూ అన్నావంటే మక్కెలిరగదన్నే గల్సు! జాగర్త" గెడకర్ర పూపిర్నంతా కూడ బెట్టుకుని అరిచాడు.

"ఏటీ మక్కెలిరగదంతావా! ఏదీ తన్ను!" అని లేనబోయి కూలిపోయింది కొండ.

"అనవసరంగా నా మూలంగా మీరెందుకు కలహించుకుంటారండీ! నేనే పోతా అని నేను కాలవ గట్టువతేల. సినిమా హాలు వేపు బయలు దేరబోతూ వుంటే- గెడకర్రా కొండ కీచులాట వినిపిస్తూనే వుంది!

"ఒ లే! ఒ లే! నేనా బోకరు ననే నేసుంటే ఏనకు ఏలు గడింసే వోణ్ణే! బోకరుపని బాడుకావుల పని, నీతి నిజాయిత్తో బతకాలని, దుకాణమెట్టుకున్నానే అని అరుస్తున్నాడు. ఆ దుకాణం బేరమంతా, ఆ సోదర సోదరీమణుల మీదే సాగుతున్నా!

గెడకర్ర నాయుడు బాన పారేసిన ఉచిత సలహా మీద కాలవనతలకి దండయాత్రకి బయలుదేరాను. ఆ కాలవ వీధి చివర్లో చిన్న గుడిసోటి వుంది. గుడిసె బయట చిన్న కిరసనాయిలు దీపం బుడ్డి ఈసురోమని వెలుగుతోంది, ఆ దీపం బుడ్డి వెలుగు, పడీపడనట్టు, ఆ గుడిసె ముందు కూచున్న 'ఆడ మనిషి' ముఖం మీద పడుతోంది.

అక్కడో క్షణం ఆగాను. ఆ అమ్మాయి ఈ రకం

వ్యాపారైతే నన్ను పిలవ్వచ్చు. కాకపోతే పిలవకుండా అలానే కూచుని ఉంటుంది. అదీ నా థియరీ. అయితే అక్కడ నేను చాలా సేపు స్టాండింగ్ కమిటీ మెంబర్లా నిలబడి ఉండిపోయినా, ఆ పిల్ల మాత్రం సిటింగ్ కమిటీ ఛైర్మన్‌లా నిలబణ్ణా లేదు. చూసి నవ్వనూ లేదు! పిలవనూ లేదు. అయితే అదేదో సంసారపు గుడిసె అనుకున్నాను. వెళ్ళిపోబోతూంటే పిల్ల దగ్గింది.

దగ్గులో సాంకేతికమైన పిలుపుంది. అందుకని ఆగాను. ఆగి చూశాను. చూడగానే రాతి బొమ్మలావున్న అహల్యలో చలనం వచ్చింది.

"ఒత్తారా బాబూ!" అంది.

అనడవే తరవాయి, వస్తానన్నాను.

'అహల్య' భూదేవి మీద చేతులెట్టి లేచింది. మెల్లగా ఒయ్యారంగా లోపలికి దార్తీసింది. ఆ నడకలో పోలియో ఉంది. నాశనం కాబోతున్న భారతజాతి చిహ్నం స్పష్టంగా కనిపించింది. ఆ 'అహల్య'లో ఎన్ని రకాల జబ్బులున్నాయో- ఎందరు ఇంద్రుళ్ళ సుఖరోగాల ఇంద్రియం ఉందో మరి! నేనూ గుడిసెలోకి దూరాను.

గుడిసెలో ఒక చింకి తాటాకు చాప ఉంది. గుడిసె ఐదడుగుల ఎత్తు మాత్రమే ఉంది. తలొంచుకున్నాను—పై చూరు తగలకండా! బహుశః సిగ్గుతో కూడా భారత జాతి తలొంచుకోవాలని ఆ 'అహల్య' అంత చిన్న గుడిసె వేసుకుందేమో!

"ఎంత?" అన్నాను.

"ఏటి?" అంది అహల్య.

"నీ రేటు"

"తన రిష్టం"

"అదేమిటి, తీసుకునేది నువ్వు కదా?"

ఆమెకు నవ్వే ఓపిక లేనట్టు, నవ్వని నవ్వు నవ్వకుండా "ఇచ్చేది దరను పెబువులు తమరు. తమరిష్టం బాబయ్యా!" అంది,

"పావలా ఇస్తాను" అన్నాను.

ఆమె నవ్వలేదు. ఏడవలేదు. "తమరిష్టమన్నాను గదా!"

ఆమె వేపు సాలోచనగా క్షణం చూశాను. పావలా అన్నా కక్కుర్తి పడిపోయింది! అడుక్కునే వాళ్ళకి ఈ మధ్య నయాపైసా ధర్మం చేస్తూవుంటే, "ఓరి ఎర్రెదవా? నయాపైసా అట్టా దరమం. తీసుకో బాబూ! తీసుకో" అన్నట్టు చూసేస్తున్నారు. కేవలం ధర్మం తీసుకోనేవాళ్ళకే ఈ రకం రూల్స్ వున్నా, తన సర్వస్వాన్నీ తీసుకోమని ఇచ్చేసి, ప్రతిఫలంగా కేవలం పావలా మాత్రమే అడుగుతోందంటే, దేశంలో ధర్మం నాలుగు పాదాలా నడుస్తోందన్నట్లేగా?

జేబులోంచి పది రూపాయల కాయితం తీసిచ్చాను.

అహల్య నోటు చూసి "సిల్లర్లేదు బాబుగోరూ" అంది.

"చిల్లరొద్దు. ఉంచుకో" అన్నా దానకర్ణుడిలా.

నా వేపు-ఏదో వింత జంతువుని చూసినట్టు చూసింది. "బా.. బ.. య్యా..." అంది పొడిగా. ఇంకా ఏవన్నా అనే ఉండేది! కాని ఆమె మనిషే అయినా, మానవ సమాజంలో మనుష్యాకృతిలో బతుకుతున్నా, మనిషిలో ఉండాల్సిన, వికసించి విజ్ఞతను ప్రదర్శించుకొనే ఇంగితం లేక, దానికి తగిన భావ వ్యక్తీకరణ ఎలాంటిదో తెలీక, అలానే అహల్యలా రాయి అయిపోయింది.

"బాబయ్యా! ప.. ప్పది...రూపాయిలు నా కెప్పుడు .. నా కెవురూ...నాకు ఎప్పుడూ...ఇవ్వలేదు..."

"నేనిస్తున్నా. ఉంచుకో...కూచో అక్కడ"

ఆమె విస్తుపోతూనే తడికల 'గోడ' ఊతంగా జారి కూచుంది. పోలియో కాళ్ళు ఆమెను కాస్సేపు ఏడిపించాయి. అందువల్లే ఆమె కళ్ళల్లో 'కన్నీళ్ళు' తిరగలేదు. ఆనందమో, మరెందుకో కళ్ళు సముద్రాల్తో నిండిపోయాయి.

"మీదే వూరు!'

"చిట్టేలు పాడండి" మెల్లగా అంది.

"ఇలా వచ్చేశావేం!"

ఆమె నావేపు చూసింది. క్షణం మాటాడలేక పోయింది.

"కరమ బాబుగారూ!"

"కర్మంటే!"

"ఏ పూర్వ జలమంలోనో పాపం సేసుంటాను. అందుకని ఈ జలమలో ఇల్లాగయ్యాను బాబుగారూ!"

"పూర్వ జన్మంటే– ఆ పూర్వజన్మలో నువ్వెవరై ఉంటావ్?"

"ఏమో, తెలవదు. కానీ ఆ జలమలో దేవుడు సెమించని తప్పు లెయ్యో సేసుంటాను. అందుకని యిల్లా గీజలమంలో ఈ బతుకు బతుకుతున్నాను బాబూగారూ."

"ఈ జన్మలో యిలాంటి పన్చేస్తున్నావ్ కదా, మరి మళ్ళీ జన్మలో కూడా, మరీ పాపపు బ్రతుక్కే దేవుడు నిన్ను పొమ్మంటాడేమో?" అన్నాను.

"అవును బాబయ్యా! మరీ నాసికం జలమే వొత్తాది. కానీ యిల్లాగ జెలమ జెలమలకీ పాపాల్చేస్తావుంటే, దేవుడికే యిసిగెత్తిపోతాది. అప్పుణ్ణన్ను ఏ కుక్కగానో కోడిగానో పుట్టమంటాడు. ఆ జలమ వొస్తే, ఆయిగా ఈదుల్లో పడి ఎంగిలింటాను. గింజక్కరుకు తింటాను. ఎవురూ ఏవన్రు."

"కుక్క బతుకు నీచం కాదా?"

ఆమె నవ్వింది- పోలియో నవ్వు.

"కాదు బాబయ్యా! కుక్కంటే ఏటి? బతికి దేవుడు. అంటే బకితి దేవుడి జలమ ఆయిపోనాక మల్లా జీవి దేవుళ్ళో కల్సిపోద్దట. అప్పుడు తిరిగి మనిసి జెలమ ఎత్తొచ్చు."

"ఎవరన్నారు?" అన్నాను.

"అరికదల్లో సెప్తావుంటే యినేదాన్ని.

"నీకు తల్లిదండ్రులు ఎవరూ లేరా?"

"లేరు."

"ఏవిఁటీ! తల్లీ తండ్రీ లేకం డానే పుట్టావా!"

ఆమె మళ్ళీ పోలియో నవ్వు నవ్వింది.

"తల్లిదండ్రులు లేకండా ఎవ్వరైనా పుడ్తారా బాబు గారూ!

నాకుండేవారు.

పుట్టాక మా అయ్య సచ్చిపోనాడు.

అమ్మ కూలి పన్చేసేది. దాంతో బాటు నేనూ సేసే దాన్ని.

పెద్దదాన్ని అయ్యాక ఓ అయ్య సేతిలో పెట్టారు.

పెట్టి, నాలాంటోళ్ళనే కనమని 'సెప్పారు'!

నేను కనేలోపునే నా పెనివిఁటి మరో దాన్ని మరిగి ఇంటికిరావటం మానేసినాడు.

అడు రాటం మానేడం నా తప్పా!

నా తప్పే అన్నారంతా!

నా దయిద్రగొట్టు మొకం ఆ కొంపలో అడు గెట్టాకే ఆడలాగ అయిపోనాడని, మా అత్తరింటివోళ్ళూ, పొరుగిం టోళ్ళు నానా తిట్లూ తిట్టారు.

మా యింటోడు తాగొచ్చి సితక బాదేవాడు.

బాదిబాది, సాలొచ్చి సడిపోతే, కుక్క- నీడ్చినట్టు ఈడ్సి పారేసేవాడు.

అలాగలాగ అయిదేళ్ళు గడిపాను.

సివరికి మా యింటోడికి పచ్చవాతం వొచ్చేసి, కొన్నాల్లకి కళ్ళుమూసాడు. నేను కళ్ళు తెరవలేని ఆడదాన్ని

పైగా కాళ్ళులేని కుంటిదాన్ని.
పన్నేసుకుని బతకలేనిదాన్ని.
సివరికి ఓ తల్లి మాటొప్పుకుని వూరొదిలేసాను.
సాలా వూళ్ళు తిరిగాను—ఇలాగే!
సివరికి ఈ వూళ్లో కొచ్చి పడ్డాను.
కాని నా మొకంలో ఏవీఁ లేదు.
సేతుల్లో సత్తువు లేదు.
కాళ్ళలో బలంలేదు. కానీ నా దగ్గర ఆడతనం ఉంది,

దానికోసం ఏ రెండ్రోజులకో మూడ్రోజులకో ఏ రిచ్చా బాబో, ఏ కూలాడో, ఎక్కువ డబ్బులిచ్చుకోలేనోళ్ళు నా దగ్గర కొచ్చి ఉంటారు.

"అంటే రెండు మూడ్రోజులకి పావలా అర్ధామీద బతుకుతున్నావా?" అన్నాను.

"బతకాలి కదా బాబుగారూ! సావాలంటే సేతు రావు. సత్తే మరింత పాపం!"

"అందుకని చావాలేక, బతకాలేక చావు బతుకుల బతుకుని బతుకు తున్నావా?"

"సెప్పాను కద బాబుగారూ! పూరవ జలమంలో పెట్టి పుట్లేదని. అందుకనుబగించాలి."

"అంటే నీ ప్రస్తుత పరిస్థితికి దేవుడే కారణం అంటావ్!"

"దేవుడు కాదు బాబుగారూ! నా ఎనక జలమ పాప మని అంటున్నాను గదా?"

"సరే, వెనక జన్మలో పాపమే చేశావనుకుందాం. కానీ, ఎందుకు చేశావో ఆ నీ దేవుడిగారికి తెలుసుకునే జ్ఞానంత్వదా! అలాంటి అజ్ఞాని దేవుణ్ణి చిదగదన్ని, కొత్త దేవుణ్ణి ఎందుకు మీాపు ఎంచుకో కూడదు!"

"దేవుణ్నా! ఆ దేవుడు మా కళ్ళన పట్టాడా బాబు గోరూ!"

"ఆc! ఆ కనిపించని దేవుడు, కనిపించే వరకూ తిట్టండి. వాడు కోపంతో కిందికి దిగొచ్చి అవతారమెత్తితే ఒకే దేవుడు బాబూ! నరకాసురుళ్ళనీ, రావణులనీ చంపెయ్యడం కాదురా! మమ్మల్ని బతికించరా; మా బతుకుల్ని బాగు పర్చరా అని మెడ పట్టుకుని అడగండి."

"బాబుగోరూ! బాబుగోరూ! దేవుణ్ణి అంతమాట అనొచ్చా! అనొచ్చా!"

"ఏం! మీా బతుకిల్లిలా బూడిద చేస్తున్నవాడు దేవుడైతే ఏమిటి! దేశ పాలకుడైతే నేమిటి! మనిషి జన్మెత్తాం గాబట్టి మనందరికీ అడిగే హక్కుంది. చూడు 'అహల్యా'! ఈసారి ఆ దేవుడు కనిపిస్తే ఛెడామడా నాలుగు..."

"బాబయ్యా! బాబయ్యా! అంత మాటనకండి. బాబు గోరూ!

ఈ జలమకింత అనుబగిస్తున్నాను! ఇంకా అనుబగించవంటారా!

వొద్దు బాబయ్యా!

నాకీతం జలమల పాపాలు పోయేవరకూ మనిసి జలమే

ఎత్తి సివరికి కుక్క కోడీ దోవనై ఆ మాత్మల్లో కలిసిపోని య్యాండి బాబయ్యా!

నేను నిగ్గలేను.

తిరగబడలేను.

తిట్టలేను.

తన్న లేను,

నా కర్మ నన్ననుబగించెయ్యనియ్యండి బాబయ్యా,

అని వల వలా ఏడ్చేసింది ఆ శిలారూపి అహల్య!

నేను నిట్టూర్పు విడిచిలేచాను,

ఉండరా బాబుగారూ!"

తల అడ్డంగా తిప్పాను.

నా దగ్గర జబ్బుల్లేవు బాబుగారూ!

నాకు నవ్వాగిందికాదు!

"నీ దగ్గిర జబ్బుల్లేవుకాని సమాజం మొత్తం జబ్బుల మయమైపోయిందమ్మా! ఈ జబ్బుల్ని బాగుచేశాక మిమ్మల్ని మిమ్మల్ని..."

ఇక మాట పూర్తి చెయ్యలేకపోయాను.

గబగబ బయటకు వచ్చేశాను,

ఇక కాలవగట్టు అవతల వున్న కమలాంగుల దగ్గరకు వెళ్ళాలనిపించలేదు.

మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ వచ్చాను. ఎదురుగా రిక్షా వాడు వచ్చాడు.

ఏవిబాబయ్యా! సెప్పాసెయ్యకుండా వొచ్చేసినారు?

వాడిమాట వినిపించుకోలేదు. రిక్షా ఎక్కి కూచు న్నాను. ఫలానా హోటల్‌కి వెళ్ళమన్నాను.

వాడు దారిపొడుగునా ఏవేవో మాటాడుతూనే ఉన్నాడు. కానీ నాకు ఒక మాటా సరిగా అర్థం కావటం లేదు.

అవతల-ప్రస్తుత పాలకుల లోపభూయిష్టమైనప్లానుల వల్ల నలిగి నలిగి నలిగి నాశనం అయిపోతున్న విజ్ఞానులూ దేవుడి అదృశ్య హస్తమహిమలో మూఢత్వంలో క్రుంగి కుమిలిపోతున్న పాటకజనం- అంతా మూకుమ్మడిగా ఏమై పోతున్నారు!

రాబోయే సమాజం ఏ రూపంలో ఎంత వికృతంగా తయారవుతుంది!

ఇదే నా ఆలోచన.

హోటల్‌కి వచ్చాక దిగి మళ్ళీ రిక్షావాడికి డబ్బులిచ్చి పంపించేశాను.

నా గదిదగ్గర కొచ్చేసరికి పక్క గదిలో నించిఒకాయన తూలుతూ వచ్చాడు, అతను నావేపే చూస్తున్నాడు.

మి...మ్మల్ని ఎక్కడో చూసినట్టున్నాను, అన్నా డాయన-ఆంగ్లంలో,

ఆయన చూట్టంకాదు నేనే చూశాను.ఒకసారి అదిలా బాద్ అడవుల్లోంచి కారులో వచ్చేస్తూ ఉంటే ఒకచోట ఆయన కారు చెట్టుని గుద్దుకొని అందులో ఉన్న నలుగురికీ ప్రమాదకరమైన దెబ్బలు తగిలి మూలుగుతూ ఉంటేవాళ్ళని

తీసుకొనివచ్చి హైదరాబాద్ హాస్పిటల్‌లో చేర్చాను. ఆయనా ఆయనభార్యా తల్లీ తండ్రీ కూడా- నా చలవవల్ల కాక- డాక్టర్ల చలవవల్ల బ్రతికారు. వాళ్ళు చాలా చాలా కృతజ్ఞతలు చెప్పుకొన్నారు అప్పుడు. వాళ్ళు ఈ ప్రాంతంవాళ్ళు కారు. వ్యాపారరీత్యా హైద్రాబాద్ వచ్చే కోటీశ్వరులు.

అప్పటికి ఇప్పటికీ చాలాకాలం జరిగిపోయినా నేను గుర్తుండిపోయాను వాళ్ళకి. ఈ విషయం కొద్దిగా గుర్తుచేసే సరికి ఆయన నన్ను కావలించుకుని కడుపులో పడిన విస్కీనిషావల్లనేమో. ఏడ్చేశాడు.

"సార్! ఆవాళ మీకు ఎలా కృతజ్ఞతలు తెలపాలో తెలీలేదు. ఇప్పుడు దొరికారు ఇక మిమ్మల్ని వొదల్ను. మిమ్మల్నిప్పుడు మా కృతజ్ఞతలతో ముంచెయ్యాలి రండి సార్" అని ఆంగ్లంలో అనర్గళంగా అనేసి తన గదిలోకి లాక్కుపోయాడు.

గది ఏర్‌కండిషన్‌డ్‌దే అయినా సిగరెట్లూ, విస్కీల వాసనలతో పిచ్చిపిచ్చిగా పరవళ్ళు తొక్కుతుంది.

లోపల ఇద్దరు మగాళ్ళున్నారు.

ముగ్గురు అప్సరసలలాంటి అంగనలు వున్నారు.

అంతా దాదాపు దిగంబరంగానే ఉన్నారు!

రెండు జతలు ఆలింగనాల్లో ఆంగ్లంలోముద్దుముద్దుగా తిట్టుకుంటున్నారు!

అందరూ బాగా తాగిన మైకంలోనే ఉన్నారు.

ఎదురుగా కొన్ని పాశ్చాత్య బూతుబొమ్మల పుస్తకాలున్నాయి.

పక్కన 8 యం యం ప్రొజక్టర్ ఉంది.

అందులో ఫిల్మ్ ఉంది.

అద్దేం ఫిల్మ్ అయివుంటుందో వూహించలే పోయేదు నేను!

నన్ను లోపలికి తీసుకురాగానే నా ఏక్సిడెంటల్ మిత్రుడు నన్ను అందరికీ పరిచయం చేశాడు!

నా పేరు తెలీదు!

నేనెవరో తెలీదు.

హైబ్రోస్సొసయిటీ పేర్లుండవ్.

మనుషులే వుంటారు.

తర్వాత అక్కడున్న అందర్ని పరిచయం చేశారు.

ఒకాయన పోలీస్ ఆఫీసర్. మరొకాయనమరోరాష్ట్రపు పెద్ద ఆఫీసర్. వాళ్ళు నన్ను చూడలేదు! వాళ్ళల్లో వున్న విస్కీ వాళ్ళ విజ్ఞతని పొగొట్టింది.

ముగ్గురమ్మాయిలలో ఒకామె ఒక కోటీశ్వరుడి కూతురు.

మరొకామె మహిళా సంఘ సభ్యురాలు!

మరొకామె పాశ్చాత్య వనిత!

నా ఏక్సిడెంట్ మిత్రుడు కోటీశ్వరుడు, ఆయన దగ్గర స్థిరచరాస్తు లెన్నున్నాయో అంతకు మించిన ఆదాయపు పన్ను ఎగవేత ఉంది.

పోలీసాఫీసర్ని తప్ప మిగతా వాళ్ళందరిదీ ఈ రాష్ట్రం కాదు!

ఆ ముగ్గురాడాళ్ళకీ కూడా లక్షలక్షల ఆస్తి ఉంది.
ఆస్తిని మించిన సిమెంట్ భవనపు అంతస్తులున్నాయి.
వీటన్నిటినీ మించిన సెక్స్ ఉంది!
పక్కనే బ్లూఫిలిం ఉంది!
వాళ్ళందర్లో చదువుంది!
యూనివర్శిటీ డిగ్రీలున్నాయి!
దానికి సంబంధించిన హైక్లాస్ సంస్కారం ఉంది!
బ్లూఫిల్మ్‌లో కూడ విజ్ఞానం ఉంది!
దానిలో కూడా సంస్కారమే ఉండాలి!
కారణం! ఈ సంస్కారులు వరించినది గాబట్టి.
సార్! బ్లూఫిల్మ్ చూద్దామా? అన్నాడు కోటేశ్వర సంస్కారి ఆంగ్లంలో!

నేను బ్లూఫిల్మ్స్ గురించి విని వున్నాను! కానీ చూసే తీరికా అవసరం సమయం అవకాశం ఎప్పుడూ చిక్కలేదు. చూడాలనే కుతి లేకపోయినా చూడాలనే పరిశోధనాకాంక్ష హెచ్చింది।

బ్లూఫిలిం మొదలయింది. పడగ్గదులలో చేసే శృంగార చేష్టలు కావవి!

కామప్రవృత్తి పైశాచిక రూపాన్ని ధరిస్తే ఎంత వైకృత్యాలతో బహిర్గతం అవుతుందో అంత విశృంఖలంగానూ ఉన్నది.

ఫ్రాయిడ్ చెప్పిన ఇద్ ఎన్ని రకాలుగా ఎన్ని అవతారాలు ఎత్తగలదో అంతకు వేయికోట్లరెట్ల వికృతంగా చిత్రీకరించారు.

ఫిల్మ్ పది నిముషాలే పడింది కాని వీళ్ళు పది టుది పవరాఫ్ కోటి భంగిమలలో పడ్డారు. నియాండర్ తల్ మానవుల్లోనైనా యిలాంటి చేష్టలుండవేమో!

అలసిపోయిన జంటలు నామీద పడిపోయారు.

నేను లైటు వేశాను. వెలుతురులో వాళ్లు ఆరుగురూ సంపూర్ణ నగ్నత్వంతో వానరజాతిలా ఉన్నారు.

వాళ్ళలో ఇప్పుడు స్పృహ లేదు. విస్కీ-వాళ్ళనువమ్ము చేసింది. మానవస్త్రీలు కొద్దిగా స్పృహలో ఉన్నట్టున్నారు. ఒకామె తూలుతూ నా దగ్గరికి వచ్చింది.

"మీరీ గేమ్‌లో పాలు పంచుకోరా? అంది కాన్వెంట్ ఇంగ్లీషులో.

తల వూపాను,

డెన్ కమాన్ అని ఆమె నన్ను కావలించుకుంది.

నేను విడిపించుకుని ఆమెను ఎదుటి సోఫామీదకూచో బెట్టాను.

మీరు బాగా అలసిపోయినట్టున్నారు, అన్నాను ఆంగ్లంలో.

అలసిపోవడమా? నెవర్! నేవర్! దేవుడు- అలసిపోయేందుకు ఈకార్యాన్ని మనిషికి ప్రసాదించలేదు, అంది నిషా నిషాగా మాటమాటకీ డేష్‌లు ఇస్తూ.

దేవుణ్ని నమ్ముతారా?

ఓ! యస్...అంటే నో అని కూడా అంటా నమ్ముతాము నమ్మం. నమ్మకుండా నమ్ముతాం ఆఫ్టరాల్ దేవుడు

కూడా సెక్స్‌కి దాసుడే. యూ సీ శివలింగం దేనికి సింబల్? దానికింద చట్టా స్త్రీ మర్మావయానికి సంకేతం కాదా?"

ఈ అమ్మాయితో వాదించడం అర్థంలేనిపని. వీళ్ళ అంతస్తులో వుండే వాతావరణం అలాంటిది.

ఆయన మీకేమవుతారు? అని నా ఏక్సిడెంటుమిత్రుడి వేపు చూపించాను.

యూ మీన్-రిలేషన్? ఏమీకాదు. నా బాయ్‌ఫ్రెండ్ దట్సాల్.

మరి పెళ్ళి...

నా మాట పూర్తి కాకుండా పకపకా విస్కీ నవ్వు నవ్వింది.

పెళ్ళా? పెళ్ళంటే ఏమిటి! ఎ లైసెన్స్ అన్నాడు బెర్నార్డుషా. పెళ్ళనేది చూమూలు మనుషుల మొరాలిటీ అన్నాడు మరొకడు. మనిషి స్వేచ్ఛాజీవి. ఒకడితో ఉండటం అంటే మన స్వేచ్ఛను అమ్మేసుకోవడమే అన్నాడు మరొకడు. ఇంతమంది మహానుభావులు ఇంతగా చెపుతున్నా మనం మారేజో మారేజో అని ఒకరితోనే ముడిపడి వుండటం ఏమిటి? నాన్సెన్స్. మనిషి ఎన్నో రకాల తిళ్ళు తింటాడు. అలాగే ఇదీను. వైడోన్టు యూ కమ్ అండ్ హాగ్ మీ ఆర్? ఇఫ్ యూ లైక్ డూ ఇట్ ..."

షటప్ అని లేచిపోవాలనుకున్నా. కాని ఇంతమంది హైబ్రోసొసయిటీ జనం ముందు లేచిపోవటం నా సంస్కారం కుసంస్కారమే అవుతుంది.

చూడమ్మా! అని మొదలు పెట్టబోతుంటే ఆమె నా నోరు మూసేసింది,

"ఓ డాడీ! డోన్ట్ బిసిల్లీ. అమ్మా మమ్మా జాన్తాహై. కమాన్" అంటూ నన్ను మీదికి లాక్కుంది.

ఈ 'శూర్పణఖ' లోహ బంధంనించి విడిపించుకునే సరికి నా తల సంస్కారం కాళ్ళల్లోకి వచ్చింది. ఆమెను వదిలించుకుని నా గదిలోకి పోయాను.

గడగడా ఐస్ వాటర్ తాగేశాను. ఇంతలో ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తాను. అవతలనించి ఒక స్వచ్ఛమైన స్త్రీ కంఠం వినిపించింది.

"అక్కడ రాంబాబుగారు లేరా?" అందామె.

"మీరెవరు?"

"నేను...నేను ..వారి..."

"శ్రీమతి గారా?" అన్నాను.

"కాను."

"మరి?"

"ఎవర్నో ఎందుగ్గానీ, ఆయనక్కడ వుంటానని చెప్పారు. మీ దగ్గర వుంటే ఒకసారి రమ్మనమని చెప్పండి" అందామె.

"మీరెవరో చెప్పకుండా, ఎక్కడికి రమ్మనమని చెప్ప మంటారు? అసలు మీరెవరో చెప్పండి."

ఆమె క్షణం ఆలోచించింది, తర్వాత "నా పేరు సుశీలాబాయి" అంది.

సుశీలాబాయి!! ఆమె పేరు విన్నాను.

ఒకానొకప్పుడు దేవదాసీలకు చెందిన వర్గం వారు!

ఇప్పుడు ఒకరితోనే 'వుండిపోయిన' ఉంపుడుకత్తె.

ఉంపుడు కత్తెకూడా కాదు, ఉపపత్ని, అది కూడా కాదు, కన్నెరికం చేసిన మొదటి మనిషితో జీవితాంతం 'బ్రతికే' వారవనిత.

ఆమెతో మాటాడాలని పించింది.

"నన్ను రమ్మంటారా?"

ఎక్కడికి? ఇక్కడికా? ఆమె కంగారు కంగారుగా అంది

అవును. మీా దగ్గరికే!

ఎందుకు? అంది మరీ కంగారుగా.

'ఓం నమో జీ అద్యా, వేద ప్రతి పాద్యా' సంస్కృతంలో అని ప్రధానమైన, ప్రథమ శ్రేష్ఠుడైన వ్యక్తికి నమస్సులు అన్నాను. సంస్కృతంలో కావాలనే అన్నాను-ఆమె ఎలాంటిదో-తెల్సుకోవాలని.

ఆమె నవ్వింది. ధ్యానేశ్వర్ అన్న మాటలు అంటున్నారా? ఆయనన్నది సర్వశ్రేష్ఠుడైన భగవంతుడు గురించండి నాలాంటి పుంశ్చలి గురించికాదు. అయినా మీారు నన్ను చూడాలేదు, పెట్టాలేదు, ఎందుకు ఇలా నా దగ్గరకు రావాలి అనుకుంటున్నారు.

ఉత్ త్వః శృణ్వన్ న శృణోత్యే నామ్—అంటే... అని నేను అంటూండగా, ఆమె— మనిషి వింటున్నాడు,

కాని ఆమెను వినలేదు—అని ఋగ్వేదం అంటోందంటారు కదూ? అంది.

నేను నిజంగా ఆశ్చర్యపోయాను. ఇంత విజ్ఞానఖని యిలాంటి వేశ్యావృత్తిలోకి ఎందుకు దిగింది?

నా ప్రశ్నకు ఇంకా మీరు సమాధానం చెప్పలేదు. మీరు యిక్కడి కెందుకు వస్తానంటున్నారు? అందామె.

విశ్వా వామాని ధీమహి. అందమైన 'దాన్ని' గురించి మనిషి యోచిస్తాడు అన్నాను.

ఆమె నవ్వింది. "సుస్వాగతం" అంది.

నాకు ఎక్కడలేని హుషార్ వచ్చింది.

నేను వెంటనే ఆమె యింటికి బయలు దేరాను.

ఇల్లు మామూలు యిల్లు కాదు. పెద్ద భవంతి. ఆ భవంతిని వాళ్ళ అమ్మగారికి ఒక లక్షాధికారి కట్టించి యిచ్చాడు. అది ఆమెకి వంశపారంపర్యహక్కుగా వచ్చింది. దానిని రాంబాబుగారు అత్యాధునికరంగా తయారుచేశాడు. (ట!)

ఆమెను చూడగానే నిజంగా నా నవనాడులూ జివ్వుమన్నాయి. ఆమెను ఏ లావణ్యమూర్తితో పోల్చినా, ఆమె దగ్గర లాభంలేదు. భూగ్రహం మీద యింతటి సౌందర్యవతి వుంటుందా అని ఆశ్చర్యపోయాను. ఆమె గది చూశాక, ఆ పుస్తకాలు చూశాక మరింత ఆశ్చర్యపోయాను.

"కూచోండి బాబుగారూ" అందామె.

"నేనెవరో మీకు తెలుసా?"

"వ్యక్తిగా తెలీదు. కానీ మీ వాక్కు విన్నాక సరస్వతీ పుత్రులనిపించి ది, ఇప్పుడు చెప్పండి నాతో ఏం పని?"

"ఏం లేదు. చూడాలనిపించింది. అంతే."

ఇంతలో ఫోన్ మోగింది. ఆమె రిసీవర్ అందుకుంది. అవతలనించి మగ కంఠం కఠినంగా వుంది.

"ఇప్పుడు రావద్దు. రేపు రండి రాంబాబుగారూ!" అంది ఆమె మరీ ధీమాగా, దర్జాగా, కోపంగా.

"ఏం?"

"ముఖ్యమైన అతిథి వచ్చారు."

"మగా ? ఆడా ?"

"మీలాంటి వారు కారు."

"అయితే వస్తా" అవతల నించి రాంబాబు కోపంగా అంటున్నాడు.

"రావడానికి వీల్లేదని చెప్పాను" అని ఫోన్ పెట్టేసింది.

నాకు ఒక రకంగా భయం పట్టుకుంది. "బావుండదు. నేను వెళ్ళొస్తాను" అని లేవబోయాను. "కూచోండి బాబు గారూ! వాళ్ళొచ్చేది నా శరీరం కోసం. నాకో ఆత్మ వుందీ దానికీ 'ఆకలి' వుంది. దాన్ని తీర్చుకోవాలని తపన నాకుండదు? జీవితంలో మొట్టమొదట కలిసిన వేదాంతి మీరు మీతో ఈ రాత్రంతా గడుపుతాను. ఐ మీన్ దైహిక

వాంఛల వుపశమనం కాదు. మానసిక శాంతి కావాలి చెప్పండి."

"ఏమిటి చెప్పడం? నేను వెళ్ళొస్తా" అని వెనక్కి తిరగ బోతూ ఆగాను. నాకు అమితమైన నిగ్రహశక్తి వుంది. నాకు తెలుసు. కానీ యింతటి సుకుమార సుందర మంజుల మేనకని చూసి, నా శక్తి విచ్ఛినం అయిపోతే?

"ఏమండీ!" అందామె నా దగ్గరగా వచ్చి, నా కళ్ళ ల్లోకి చూస్తూ "దేవుడు ప్రత్యక్షమయాడని ఆనంద పార వశ్యంలో వుక్కిరి బిక్కిరి అయిపోతున్న భక్తుడినైనం చూసి, ఆ దేవుడు విసిగెత్తి మాయమైపోతే, భక్తుడెలా అయి పోతాడో వూహించలేరా?" అంది.

"నేను దేవుణ్ణి కానమ్మా, అనాలనుకుని, 'అయితే ఏమిటమ్మా నానించి నీకు కావలసింది?" అన్నాను.

"సలహా" అంది. వెంటనే "సలహా కాదండి. నా పరి స్థితినీ, స్థితినీ చెప్పుకోవాలని వుంది" అంది.

"నేనేం ఆర్చేవాడినా తీర్చేవాడినా?" అన్నాను.

"రాతి విగ్రహంలో వున్న 'దేవుడు' మాత్రం భక్తుల కోర్కెలని ఆరుస్తాడా? తీరుస్తున్నాడా? కానీ మనిషే, ఆ విగ్రహాన్ని చూసి, అందు మీద తన భావాలని ప్రసరింప జేసి, అవి తిరిగి తనే 'కేచ్' చేసి, మానసిక తృప్తితో 'బలవంతుడు' అవుతాడు. అలాంటిదే మీనించి నాకు కావాలి. 'నేను దేవుణ్ణి కాను' అని మీరనొచ్చు. కాని విజ్ఞానం మీలో వుంది. అదే దేవుడని నేనునమ్మాను. ఒక

మాటల్లోనే అలాంటి అభిప్రాయం ఎలా కలిగింది? అని మీరు ప్రశ్నించకండి. నా నమ్మకం. ఆ నా నమ్మకమే మిమ్మల్ని దేవుడిగా వూహించింది. ఆ దేవుణ్ణి మన ఋషులు తండ్రిగా కొందరు భావిస్తే తల్లిగా మరికొందరు వూహించు కున్నారు. మరికొందరు కలడు కలడనేవాడు కలడో లేడో అని వూగిసలాడినా, పూజించారు. మరికొందరు "కల్యాణీ భిర్ యువతి భిర్ సమర్యః సౌందర్య స్త్రీల మధ్య తిరుగాడే యువకుడిగా పూజించారు. అంటే శారీరక అనుభూతి కాదు. సౌందర్యానుభూతి. అదే నా జీవితానికి మృగ్యమయింది బాబుగారూ"

నాకే మనాలో అర్థంకాలేదు, ఇంతలో మళ్ళీ ఫోన్. ఆమె రిసీవర్ అందుకుంది. ఈసారి చాలా కోపంగా కసిగా అరిచింది.

"మీరు రావద్దు రాకూడదు, కాదని వస్తే నేను రాని వ్వను. సారీ, ఇక మాట్లాడకండి" అని ఫోన్ పెట్టేసింది.

ఫోన్ పెట్టేశాక క్షణం మాట్లాడలేదు. తర్వాత నిట్టూర్పు విడిచింది.

"నేను దేవదాసీలకులంలో పుట్టానండి.

సమాజంలో అన్ని విధానాలూ మారుతున్నాయి. కానీ మన కులవ్యవస్థ మారటం లేదు.

నాకు కన్నెరికం చేసి నాయన ఈ రాంబాబుగారు. అందుకని ఆయనకు నా మీద సర్వాధికారాలూ వున్నాయి. కులం పరంగా.

కానీ మనిషిగా, నా మానన మనస్సు ఏం ప్రూహి స్తోందో ఆయనకు అవసరం లేదు.

నాకు డాక్టరవాలని వుండేది. ఇంటర్ బాగానే మంచి మార్కుల్తో పాసయ్యా. మెడికల్ కాలేజీకి వెళ్ళబోయాను.

కాని కన్నెరికం చేసిన–రాంబాబుగారు వొప్పుకో లేను. అందుకని లిటరేచర్ చదివాను.

సంస్కృతం మీద వున్న మోజు కొద్దీ, ఆ భాషా అభ్యసించాను.

నా విజ్ఞానం మరో వేపు వురకలు వేస్తోంటే, సమాజంలో నా కులం "నన్ను" సాంప్రదాయాల తాళ్ళతో కట్టి పారేసింది.

నేను స్త్రీని.

నాకూ బిడ్డలు కావాలి.

వాళ్ళతో ఆడుకోవాలి.

వాళ్ళని పెంచి మామూలు స్త్రీలలా స్త్రీత్వాన్ని పొందాలని వుండదా బాబుగారూ!

సరే రాంబాబుగారే నా భర్త అనుకున్నా.

కానీ ఆయనకు పిల్లలు యిక అవసరం లేదు. అందుకని వేసక్టమీ చేయించేసుకున్నారు.

తను అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యకు మాత్రం పిల్లలు కలగాలి.

కానీ "ఉంపుడుకత్తె"గా వున్న నాకు కలక్కూడదు.

కలిగితే, ఆ సంతానం ఆయన ఆస్తిలో భాగం అడుగుతారట.

వెధవ డబ్బు!

నా తల్లి గడించిందే లక్షలు వున్నాయి. ఈయన వాటా నా "పిల్లలకి" ఎందుకు?

అది కూడా కాదు.

నాకు పిల్లలు కలిగితే నాలో యవ్వనం పోతుందట.

ఎప్పుడూ నిత్య యవ్వనవంతురాలిగా వుండాలని ఆయన భావం!

నిత్య యవ్వనమే కావాలంటే, సైన్స్ యింత వృద్ధి చెందింది. ఏ హార్మోన్లు తీసుకున్నా నా శరీరం బిగి తగ్గదు.

ఈ స్ట్రోజన్, ప్రోజెస్టిరోన్ లాంటి సెక్స్ హార్మోన్లు తీసుకుంటే ముఖ్యంగా ఈ స్ట్రోజన్ తీసుకుంటే యవ్వనం స్త్రీలో చాలా కాలం సడలకండా వుంటుంది.

ఈ విషయాలు ఆయనకు తెలీవు. చెప్పినా అర్థం చేసుకోరు!

ఆయనకొకావలసింది రాజకీయాలు.

రాజకీయాలు సమాజాన్ని తీర్చి దిద్దడానికే గదా,

సమాజమంటే మనుషులు.

కానీ నన్ను మాత్రం ఆయన, సమాజంలో ఒక భాగమైన నన్ను మనిషిగా చూడరు.

సెక్స్ దాహాన్ని తీర్చే ఒక యంత్రంగా చూస్తారు.

నాలో వున్న విజ్ఞాన తృష్ణను మాత్రం తీర్చరు. పూర్వకాలంలో మహారాజులకి ఉంపుడు కత్తెలు వుండేవారు. ఒక్కో సమయంలో ఈ దేవదాసీలు ఉంపుడు కత్తెలు, రాజ

క్రీయాల్లో, రాజులకే సలహాలిచ్చేవారు, కానీ ఇప్పుడు! ఎసంబ్లీల్లో, పార్లమెంటులో ముఖ్యాతి ముఖ్యమైన విషయం చర్చింపబడుతూ వుంటే, వీళ్ళు గదుల్లో కామక్రీడలు సాగిస్తుంటారు, ఇక దేశం ఏం బాగుపడుతుంది!

కుల వ్యవస్థ ఎలా రూపు మాపబడుతుంది!

ప్లానులు వేసినంతలో సమాజం బాగుపడుతుందా బాబుగారూ!

ఐ.ఏ.యస్. ఆఫీసర్లే నిజమైన పాలకులు. కానీ వాళ్ళ మాటని ఈ పాలకులు నొక్కేసి సమాజాన్ని ఏకమొత్తంగా 'సుఖ రోగాల్లో' చంపి పారేస్తున్నారు."

నాకు తెలిసిన విషయాల్నే, ఒక 'వేశ్య'గా పరిగణింపబడుతున్న సామాజికురాలు నాకు ఉపదేశిస్తూ వుందంటే, కోపం రాలేదు.

జనం మేల్కొన్నారు.

ఆలోచిస్తున్నారు.

ప్రశ్నిస్తున్నారు.

వీళ్ళ వైజ్ఞానిక ప్రశ్నలు-ఒకనాడు కూడ బలుక్కొని మూకుమ్మడిగా, నాలుగు వందల కోట్ల కంఠాల నించీ వెలువడితే!

నాలుగు వందల కోట్ల హైడ్రోజన్ బాంబులు పేలిపోవా!

అప్పుడీ సమాజం ఎక్కడ!

భూగ్రహం ఎక్కడ!

సౌరకుటుంబంలో ఒక భూగ్రహం మీదనే వుండే మానవుల మనుగడ ఏమవుతుంది?

ఆమెతో ప్రస్తుతం వాదించే స్థితిలోలేను. తర్వాత వస్తానని చెప్పి వెళ్ళిపోయాను.

ఆమె బంగళా బయట వరకూ వచ్చి వీడ్కోలు యిచ్చింది. మళ్ళీ తప్పకుండా రమ్మనమని నా చేత ఒట్టు వేయించుకుని మరీ వదిలింది.

నేను బంగాళా దాటి సందు తిరుగుతూ ఉండగా ముగ్గురు పోలీసులు వచ్చి పట్టుకున్నారు.

"రా మాతో" అని అరిచారు.

"ఎక్కడికి?"

"నీ మొగుడింటికి!"

"ఎందుకు?"

"లంజ లింటికి వెళ్ళి—ఎందుకని మళ్ళీ ఎదురడుగుతావా? నడు" అని స్వచ్ఛమైన తెలుగులో అని, నన్నీడ్చుకుంటూ తీసుకుపోయారు.

పోలీస్ స్టేషన్ కాస్త పెద్ద చిన్న స్టేషనే. అక్కడ రక్షణ అనేది లాఠీల రూపంలో, తుపాకుల రూపంలో ఉంది

నన్ను లోపలికి తీసికెళ్ళి సబిన్స్పెక్టర్ ముందు నిలబెట్టారు.

ఎస్. ఐ. నన్ను ఎగాదిగా చూశాను.

నన్ను పట్టుకున్న పోలీసుల్లో, రిక్షా వాడిని ఝడిపించి డబ్బులాగిన పోలీసూ ఉన్నాడు.

కాలవ గుడిసెల భారత సోదరీమణుల దగ్గర నించి

'చందాలు' వసూలు చేసే ఫోర్ట్వ్యంటీ భిక్షక భటుడు కూడా ఉన్నాడు.

బ్రాకెట్లాటదగ్గర కూచుని, తనే బ్రాకెట్లు కడుతూ, దుకాణదారుడి దగ్గరనించి చిల్లరా, నోట్లూ గుంజుకునే రక్షక భటుడూ ఉన్నాడు.

"నువ్వాయింటికి వెళ్ళావ్. అది లంజ యిల్లని తెలిసే వెళ్ళావా?"

నేను మాట్లాడలేదు.

"ఇందాక కాలవగట్టు ఇంట్లోకి కూడా దూరాడు సార్" అన్నాడు భక్షక భటుడు.

"బ్రాకెట్ కూడా ఆడాడు సార్" అన్నాడు భిక్షక భటుడు.

"ఆ కుంటి ముండతో కులికాడు సార్" అన్నాడు భక్షకభటుడు.

"అవునా?" అన్నాడు ఎస్. ఐ.

నేను మాట్లాడలేదు.

మాట్లాడక పోవడంతో, ఎస్.ఐ.గారి కోపం తార స్థాయి నందుకుని, నా ముఖంమీద బలంగా గుద్దాడు.

నేను కిందపడిపోయాను. పడిపోయిన వాణ్ణి, రక్షక, శిక్షక, భక్షక, భిక్షక భటులు ఒక్కసారిగా నామీద పడి బూటు కాళ్ళతో తన్నేశారు.

"లాకప్‌లో...లాకప్"లో అని అరిచాడు ఎస్. ఐ.

వాళ్ళు నన్ను జుట్టు పట్టుకుని ఈడ్చుకు పోతుండగా ఫోన్ మోగింది. ఎస్,ఐ. రిసీవర్ అందుకున్నాడు.

"నమస్కారం సార్! వాడు దొరికాడు ఆఁ ఆఁ మీరు చెప్పాలా? వాడికి బుద్ధెలా చెప్పాలో మాకు తెలుసు ...మీరేం లాఠీలు పంపనవసరం లేదు. స్టేషన్లో చాలానే ఉన్నాయి తాళ్ళు ఉన్నాయి... బెల్టులూ ఉన్నాయి... చాలు. వాడికి బుద్ధి చెప్పగలం...వాడు ఎవడైతే మనకెందుకు సార్...పరాయి ఊరి వాడే! వాడికి ఒళ్ళు హూనం చేసెయ్యడం మాకు తెలుసు సార్...రక్తమా? నోనోనో! ఇన్నాళ్ళ నించీ ఈ సర్వీస్‌లో ఉన్నాం. రక్తం బయటకు రాకుండా కుళ్ళ బొడి చెయ్యడం మాకు తెలుసు...చావక్కైంది...ఒకవేళ చచ్చినా కమీషన్ ఏర్పాటు చేస్తారని భయం లేదు...మా డ్యూటీ మేం చేస్తున్నాం. ఒకవేళ చచ్చాడే అనుకుందాం...మన పోలీస్ డాక్టర్‌గారు ఉన్నారుగా...గుండెజబ్బుతో గుండాగి చచ్చాడని రిపోర్టు యిస్తాడు!...ఏమిటి రాంబాబుగారూ! మీరు మాకు శిక్షలు గురించి చెప్పాలా? మీరు నిశ్చింతగా ఉండండి!...పార్టీకి ఇప్పుడు రమ్మంటారా? ఆఁ ఆఁ వస్తా ఏమిటీ ఫారిన్ లిక్కర్ ఉందా? వస్తా వస్తా...జీడి పప్పు, రొయ్య పకోడీలు బిర్యానీ-చికెన్‌ది తెప్పించండి. నాకు కృతజ్ఞతలు ఏమిటి సార్? అలాగే అలాగే... డబ్బొద్దు... బంగారం వుంటే ఇవ్వండి. అదైతే మంచిది...ఎస్సెస్... దాన్ధర ఆకాశంలోకే పోతూ ఉంటుంది ఎప్పుడూ, ఉంటా, మీరేం కంగారు పడకండి. వాడి పని మేం చూస్తాం" అని ఫోన్ పెట్టేశాడు.

రక్షక, శిక్షక, భక్షక, భిక్షక భటులు నా వళ్ళం హూనం చేసేస్తున్నా, నాకా ఫోన్ మాటలు స్పష్టంగా వినిపిస్తూనే ఉన్నాయి.

ఎస్.ఐ. రాగానే వాళ్ళు పక్కకు తప్పుకున్నా, తాగి ఉన్న రక్షక భటుడు లాఠీతో ఇంకా నా డొక్కల్లో పొడుస్తూనే ఉన్నాడు.

"ఇదిగో! వాడి కాళ్ళూ చేతులూ కట్టేసి, పై హుక్‌కి వేలాడదీయండి రాత్రంతా అలా వుంచి, రేపు కూడా మిగతా పన్చేసి, ఛార్జి షీట్ తయారు చేద్దాం" అన్నాడు ఎస్. ఐ

నలుగురు భి,శి,భ. రక్షక భటులూ తాళ్ళు తీసుకొచ్చి, నా కాళ్ళూ చేతులూ వెనక్కి విరగదీసి కడుతున్నారు. పందుల్ని చంపే ముందు కసాయివాళ్ళు, వాటిని విరగదీసి కట్టినట్టు.

ఇంతలో మరికొందరు రక్షక భటులు కొందరు ఆడవాళ్ళని గొర్రెల్ని తోలుకొచ్చినట్లు, తోలుకుని వచ్చారు. పాతికమందివరకూ వున్న ఆ ఆడవాళ్ళు - రాంబాబులూ, వెంకటేసులుగార్లూ "సోదరీమణులారా" అని సంబోధించిన 'ఓటు హక్కు' వున్న భారతీయ లలనలే!

వాళ్ళనందర్నీ ఎస్.ఐ.గారు పరిశీలనగా చూడలేదు. "వీళ్ళంతా పాత లంజలేనా?" అన్నారు.

"అవున్సార్" అన్నాడు కొత్తగా మందని తోలుకొచ్చిన హెడ్ రక్షక భటుడు.

ఎస్.ఐ.గారు వాళ్ళదగ్గరకొచ్చి "ఏవే! కితంసారి పట్టుకుని కోర్టులో ఏభైయ్యేసి రూపాయలు జుల్మానా వేసినా మీా వెధవబుద్ధి మాన్లేదా?" అన్నాడు.

"ఎల్లాగ మాన్తావ్ సార్! అలవాటడ్డ పేణాలం" అందొక సోదరీమణి,

"నోర్ముయ్యే నంజా! ఆరెవరను కున్నావే—ఎస్సయ్యి గోరు" అనరిచాడు హెడ్డు ర.భ.

"తెలుసున్లేరా-ఆడూ నా దగ్గరకొచ్చి నోడే" అనా లనుకుందేమో, ఆ రాంబాబు, వెంకటేశులుగారి "సోదరీ మణి" అనకండా చిర్నవ్వుతోనే ఆ భావాన్ని కనబర్చింది.

ఎస్సయ్‌గారు అందర్నీ చూసి ఒక సోదరీమణి దగ్గరి కొచ్చాడు. ఎగాదిగా, దిగాఎగా చూశాడు. ఇదెవర్తో కొత్త సరుకులాగుంది. ఆ పిల్లనలా ఎగాదిగా, దిగాఎగా ఎస్సయ్ గారు చూస్తూవుంటే, హెడ్డు ర.భ.గారికి ఆ చూపులర్థం తెలిసి పోయింది.

"తీసుకుపోమంటూరా సార్?" అన్నాడు మెల్లగా.

"ఓర్నా కొడకా! అంత గట్టిగా అంటావేవిట్రా?" అన్నట్టు ఎస్సయ్‌గారు హెడ్ ర.భ. వేపు చూసి, పక్కకి పిలిచి, "ఆ డీలక్స్ లాడ్జికి తీసికెళ్ళు. తర్వాత వొస్తా" అన్నాడు.

నాకా మాటలు చాలా స్పష్టంగా వినిపించాయి.

నన్ను వాళ్ళంతగా చావచంపుతున్నా, ఈ మాటలు వినిపించడం విచిత్రంకాదు. కారణం?

ఆ అమ్మాయి- దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సింహాన్ని ఎదిరించి, గడగడలాడించి, యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా, హైకోర్టు ఎడ్వొకేట్‌గా, గవర్నర్‌ని చంపబోయిన

వీర కిశోరంగా, గాంధీగారి అహింసా సిద్ధాంతాన్ని ఎదిరించి, ఆయన ఆస్తిక వాదాన్ని వాదంతో ఓడించిన మహా మనిషిగా, చివరికి పట్టుబడి అండమాన్లలో దిక్కులేని చావు చచ్చిన రామలింగేశ్వరరావుగారి పుత్రిక.

ఈనాడు ఈ పాలకుల లోపభూయిష్టమైన ప్లానులకు బలైపోయిన ఓటు హక్కున్న భారత మహిళ-సులోచన!

అన్నీ మరిచిపోయి అరిచేశాను'

"ఆ అమ్మాయినేం అనకండి! ఆ అమ్మాయి మహాత్ముని అంశ. కూతురు వద్దు. వద్దు" అని అరిచాను.

అరవగానే అరనై దెబ్బలు పడ్డాయి నా శరీరంమీద.

ఆ అమ్మాయిని డీలక్స్ లాడ్జికి లాక్కు పోగానే నాకు స్పృహ తప్పిపోయింది.

అయిదేళ్ళకోసారి రాంబాబు, ఎంకటేసుగార్లకి సోదరీ మణులయిపోయే మిగతా సోదరీమణుల ఎనాటమీనీ, శరీరాన్నీ మిగతా రక్షక భటులు వంతుల ప్రకారం చూసేసుకుంటున్నారు.

ఈ సోదరీమణులంతా, ఆ రక్షక భటులకు 'తెలిసిన వారే!

చాలాసార్లు ఎఫేస్‌గా చవిచూసిన వాళ్ళే.

అయినా రూల్ రూలేగదా!

భార్యల్ని అనుభవించినట్లే వీళ్ళనీ ఎఫేస్‌గా అనుభవించేస్తారు.

కానీ వాళ్ళ భార్యల్ని మాత్రం పోలీసు స్టేషన్‌కి లాక్కురారు. అనక కోర్టుకి తీసుకుపోరు.

కారణం- వాళ్ళకి పెళ్ళి లైసెన్సు ఉంది.

కోర్టులో న్యాయాధికార్లు వాళ్ళకి డబ్బు రూపంలో "శిక్ష" వేస్తారు.

వాళ్ళల్లో ఎవరైనా "బాబయ్యా అదికాదు బాబయ్యా! మేం ఇలాగ సెయ్యడం-" అని అనబోతే న్యాయాధికారిగారు వినిపించుకోరు.

యంత్రంలా "ఆరవై రూపాయలు" అంటారు.

తిరిగి వాళ్ళు నోరు కదిపితే, న్యాయమూర్తిగారూ నోరే కదిపి 'డబ్బై' అంటారు.

ఈ ఫైన్ అలా నోటిద్వారా, పాదరసం బరో మీటర్‌లో ఎక్కిపోతున్నట్టు ఎక్కిపోతుంది తప్ప దిగదు.

దీన్నే "జస్టిస్ ట్రాప్" అన్నాడు వేనీ డయ్యర్.

"ఔదార్యంలేని న్యాయం- షైలాక్ యొక్క న్యాయ నిర్ణయం లా అపోయితుంది" అన్నారు గాంధీజీ.

కానీ గాంధీగారి పటం కోర్టులో వేలాడబడుతున్నా, ఆ "పటాన్ని" ఉరి తీసేస్తున్నట్టు ఎత్తుగా వేలాడదీస్తారు న్యాయస్థానంలో.

ఈ తప్పు మానవస్త్రీ మానవ పురుషుడూ చేస్తే అదే మానవుడి (న్యాయశాసనం) శిక్షిస్తుంది. మరి జంతువులు ఇంత విచ్చలవిడిగా తిరుగుతాయే వాటిని శిక్షించదేం న్యాయశాసనం?

న్యాయశాసనం నరుడికే పరిమితం.

అయితే ఒక పెంపుడు కుక్కని మరొక కుక్క కరిస్తే ఆ కుక్కని ఎందుకు శిక్షిస్తుంది మానవ న్యాయశాసనం?

పాము కరిస్తే మానవ న్యాయం ఆ పాముని చంపేస్తుం దెందుకు?

నోరులేని జాతువుని శిక్షించే అధికారం మానవ న్యాయానికి ఉందన్న మాటేగా?

అటువంటప్పుడు ఇన్నికోట్ల మానవుల్ని నోరులేని జంతువులుగా మార్చిపారేస్తున్న అదే మహానుభావుడ్ని న్యాయశాసనం ఎందుకు శిక్షించదు?

నోరు లేకుండా జంతువులుగా మారిపోతున్న మామూలు మనిషి తప్పుచేస్తే ఈ నోరులేని మానవ జంతువునే శిక్షిస్తుందిగాని, పునాదుల్లో కుళ్ళు పురుగుల్లా సమాజాన్ని ఏక మొత్తంగా నాశనంచేసి పారేస్తున్న మానన దస్యుల్ని శిక్షించేంత పెద్ద శక్తి మానవ న్యాయశాసనానికి లేదా? వుంది!

కానీ,

ఈ న్యాయశాసనానికి, న్యాయ ప్రజానానికి మధ్య రాంబాబుల వెంకటేశుల రాజకీయపు ఉచ్చుతాళ్ళున్నాయి.

పోలట్రిక్కులున్నాయి.

పాల కుల ట్రాన్స్‌ఫిగరేషన్స్ ఉన్నాయి.

రేపు ఈ సోదరీమణులని కోర్టుకి హాజరు పరిచేవరకూ వీళ్ళని ఏం చెయ్యటం? లాకప్‌లో ఉంచడమా?

"ఛఛ! అదిమూర్ఖపు వెధవలు చేసేపని అన్చెప్పిఒక్క శి. భి. భ. రతుకభటులు ఇద్దర్నీ ముగుర్నీ మహో చీకట్లోకి లాక్కుపోయారు.

తర్వాత సర్వజంతువిధి నిర్వహణ నిర్విఘ్నంగా కొన సాగించారు.

నన్ను తెల్లవాళ్లూ చేతులూ కాళ్ళూ కట్టేసి అలా దూలం హుక్ కి వేలాడదీశారు.

నా శరీరం యావత్తు నావశం తప్పిపోయింది. దాహముతో నోరు ఎండిపోయింది,

ఈ మధ్యలో ఒక భతుకభటుడొచ్చి నా జేబులో ఉన్న డబ్బంతా లాగేసుకుని అతని జేబులో కుక్కుకున్నాడు పక్క దేశాల మీదకి దండెత్తి వాళ్ళని ఓడించి వాళ్ళ సర్వస్వాన్ని దోచుకున్న శత్రుసైనికుల్లా నేనేం మాటాడలేదు.

ఈ పరిస్థితి మారాలంటే ఈ యంత్రాంగంలో ఉండే లోపాలు కిందినించీ మార్చుకురావాలి.

ఈ పరిస్థితి ఇలాంటిదని ఎవరికి తెలుసు?

పాలకులు దిగిరారు. తెలుసుకోరు. తెలుసుకోవాల్సిన అవసరమూ లేదు.

"దిగిరండి దిగిరండి" అంటేవాళ్ళకీ ధృతరాష్ట్రుడివి కనిపించదు. కనిపించినా వినిపించదు, వినిపించినా వినిపించుకోరు.

ఓట్లని అడుక్కునేందుకు వచ్చేవాళ్ళకు ఆ ధర్మం చేసే వాళ్ళ స్థితిగతులు అస్థిర గతుకులు వాళ్ళెందుకు తెలుసుకుం

టారు! తెలుసుకోవలసిన అవసరమేముంది! తెలుసుకున్నా వీళ్ళు ఆర్చేవారా తీర్చేవారా!

ఆ స్థితిగతుల్నూ, అస్థిర స్థితిగతుల్ని...

సులోచన చెప్పగలదు—విశ్లేషణ చేస్తూ.

పోలియో అమ్మాయి చెప్పలేకపోలదు- దానిని విశ్లేషణ మనం చేసుకోవాలి.

దేవదాసి అయిన పుంశ్చలి- పురాతన ఆధునిక విజ్ఞానాన్ని విశదీకరించగలదు. వీళ్ళతో ఓ కమిటీ ఏర్పాటుచేస్తే గుడిసెల్లో కాటేజ్ ఇండస్ట్రీలా గుడిసేటివ్యాపారం చేసే లక్షలాది హీన జంతువులు సంపూర్ణంగా బాగుపడతారు.

ఇక హోటల్‌లో తారసపడిన బ్లూఫిలిమ్ హైబ్రో సొసైటీ—వీళ్ళని మార్చడానికి మనస్తత్వశాస్త్రం ముఖ్యంగా కాపిటల్ పనికొస్తుంది.

అలానే చెయ్యాలి. ఆ విధంగా చేస్తేనే తప్ప మానవ సమాజం బాగుపడదు.

ఇదే మానసిక పరిణామం— శిక్షక, భిక్షక, భక్షక భటుల్ని అసలైన రక్షకభటులుగా తీర్చిదిద్దుతుంది.

పోలీస్‌స్టేషనులో తెల్లవారేసరికి తొమ్మిదయింది.

ఇక్కడ తెల్లవారడం చీకటిపడటం సూర్యుడితో సంబంధంలేదు. నిర్లక్ష్యం నిర్లిప్తత అర్థంకాని అర్థంలేని అధికారం తామే సర్వశక్తిమంతులమనే అహంకారంతో తెల్లవారుతుంది.

ఇలా పొలీసోదయం కాగానే నన్ను కిందికి దింపారు. కాలకృత్యాలు తీర్చుకోనిచ్చారు.

తర్వాత మళ్ళీ కొట్లో పడేశారు. ఈసారి ఎందుకో కొట్టలేదు.

సంకోచన ఏమయింది? ఏమయింది? ఏమయింది? అనే బాధ భావంతో నా ఆకలి చచ్చిపోయింది.

పోలీసు స్టేషనులోకొత్తడ్యూటీ రక్షకభటులొచ్చారు. పాత ఎస్. ఐ. కూడా వచ్చాడు.

బయట ఇంతలో కారొచ్చి ఆగింది. అందులోంచి ఖద్దరు సిల్కులాల్చి గ్లాస్కోపంచ తలమీద ఖద్దరుటోపీ ఆయన దిగారు.

ఆయన రాజ్యవిలో లోపలికి వచ్చాడు పోలీసులు సెల్యూటులు చేస్తున్నారు. అది అందీ అందుకున్నట్టు అందు కుంటూ ఆ ఖద్దను శిల్కు, గ్లాస్కో పంచ, ఖద్దరు టోపీ ఆయన లోపలికొచ్చి ఎస్. ఐ. ముందు కూచున్నాడు.

కూచోగానే ఎస్సయ్ లేచి సెల్యూట్ చేశాడు.

ప్రతి సేల్యూట్ చేశానులేవోయ్, సిడ్డవున్ అన్నట్టు చేతితో కూచోమని సంజ్ఞ చేశాడు.

"వాడ్నేం చేశారు?" అన్నారు ఖద్దరు శిల్కు.

"లాకప్‌లో ఉంచాం సార్."

"సన్మానం చేశారా!"

"పూరుకుంటామా సార్!"

"ఉన్నాడా!" అన్నాడు గ్లాసోక్-పంచె.

"ఉన్నాడు" అన్నాడు కాకి యూనిఫామ్. అంటే చావకండానే వున్నాడని.

ఖద్దరుటోపీ గొణుగుతున్నాడు.

"వాడికెన్ని గుండెలయ్యా!" అన్నాడు.

"ఒకటే సార్" అన్నాడు ఎస్సయ్, ఆ ఖద్దరు మనిషి మాట పూర్తికానివ్వకుండా.

నేను ఊచలవెనక నిలబడి వింటున్నాను,

వాడు రాత్రి నా...నా .. సుశీలబాయి యింటి కొచ్చి..."

"అందుకేకదా సార్...వాడికి బుద్ధి చెప్పాం"అన్నాడు ఎస్సయ్.

"వాడికి ఎన్ని గుండెలుండి నా సుశీల ఇంటికొస్తాడూ అంట! వచ్చి దాంతో ఏవేమి మాటాడాడో-ఇంతకాలం నించి పోషిస్తున్న నామాట కాదని నన్ను రావద్దంటుందా నేను ఫోన్‌లో మాటాడుతుంటే సగంలో తుంచేస్తుందా!"

ఎస్సయ్ అన్నాడుగదా "సార్! ఒకవేళ వాడుతిమెకు తెలిసిన మనిషేమో మీరు మరోలా అనుకోకండి—"

"తెలిసినోడూ కాదు, బంధువూ కాదు. దాన్నడిగాను వాడి మాటలు విజ్ఞానదాయకంగా వున్నాయంట. ఏంటి? ఇన్నేళ్ళనించి దేశసేవలో వున్నవోడ్ని, నాకంటే ఆ ఎదవ విజ్ఞానా? నాకున్నంత ఎక్సుపీరియన్సు ఉందా ఆ ఎదవకి?" అని ఖద్దరు వొణికి పోతున్నాడు ఎమోషనుతో,

"ఏమోమరి! జవరాంధ్ర చిత్తముల్..." అన్నాడు ఎస్సయ్ ఎక్కడో ఎప్పుడో విన్న మాట గుర్తుకు తెచ్చుకుని.

"నిజమే! కాని నా సుశీల అలాంటిది కాదనుకున్నానయ్యా!"

"ఎస్సార్! కాకపోవనీకావచ్చు. వీడు ఏదన్నా వశీకరణం జల్లాడేమో!

"మీ సన్మానాలతో వొదిలిపోయుంటుంది."

"మరి మీకూ దేశభక్తులని మెళ్ళో దండలు వేసి సన్మానాలు చేస్తున్నారుకదా, మీకూ దేశభక్తి జబ్బు ఒదిలి పోయిందాసార్?"

అని ఎస్సయ్ అనలేదు.

అనేంత విగ్యానం అతనికుందో లేదో తెలీదు.

ఒకవేళ ఉన్నా అంతమాటా అనేస్తే అతన్ని అడవు ల్లోకి-అతనికి దేశభక్తితో వచ్చిన అధికారం- తగలేస్తుందని భయపడి వుండొచ్చు.

అందువల్ల అతనేం అనలేదు.

అలా అనకండా "సార్ వాడ్ని లాకప్‌లో ఉంచాను. చూస్తారా?" అన్నాడు.

ఆ ఎదవని నేనెందుకు చూడాలి? అన్నాడు దేశ భక్తుడు.

అతను అయిదేళ్ళకోకసారి మాత్రమే ఒక క్షణం మాత్రమే మనిషిని చూస్తాడు అనుకుంటాడు. అది అతని రాజకీయ నీతి! దాన్ని శంకించరాదు. కూడదు! కూడరాదు.

"చూడండి సార్! తమాషాకి" అన్నాడు ఎస్సయ్.

కాస్సేపు ఖద్దరుగారు ఖద్దరుటోపీ వేసి ఖద్దరుటోపీ తీసి ఖద్దరు బుర్ర గోక్కుని తిరిగి ఖద్దరు టోపీని ఖద్దరు బుర్ర మీద పెట్టుకుని "ఉఁసరే,ఎక్కడ వాడు?"

"ఇలా దయచెయ్యండిసార్"

ఎస్సయ్ ముందు దారి చూపిస్తూ ఉండగా, వెనక ఖద్దరు నాయకుడు.

తేజో విరాజమాన చంద్ర కంధర్ప సదృశ రూపరేఖా కళావిలాస భాసురుల్లా.

అంత్యకాల దహన జ్వాలా ప్రచండుల్లా!

నీలమేఘ విలసత్కాలాంజనకారుల్లా.

ఘోర నిశాతోత్కటదంష్ట్రుల్లా- వచ్చాడు.

కటకటాల వెనక తలొంచుకుని నిలబడి ఉన్నాను.

"వాడేనండి" ఎస్సయ్ చూపించాడు.

ఖద్దర్ గారు కళ్ళజోడు సవరించుకుని చూశారు.

"తలెత్తవోయ్" అని గద్దించాడు ఎస్సయ్‌గారు,

తలెత్తాను. కళ్ళు కిందికి దించుకున్నాను.

ఖద్దరుగారికి హ్రస్వ దీర్ఘ దృష్టులు రెండూ ఉన్నాయి నా ముఖం చీకట్లో సరిగా కనిపించలేనట్టుంది.

"తలెత్తు" అన్నారు.

తలేకాదు కళ్ళుకూడా ఎత్తి చూశాను,

అయినా నన్ను చూశాడు.

కళ్ళజోడు తీసి చూశాడు.

మళ్ళీ పెట్టుకుని చూశాడు—గొణుగుతూ, వొణుకుతూ!

"ఎక్కడో చూసినట్టున్నానే!" అన్నాడు, మళ్ళీ గొణుకుతూ వొణుకుతూ!

నాకు ఏమనాలో అర్థం కాలేదు. అతనికి మామూలు దృష్టే లేదు. ఇక దివ్య దృష్టి ఎక్కడ?

నేను ఖద్దరు వేపు చూడకుండా ఎస్సయ్ వేపు చూశాను.

"మిష్టర్ సబిన్స్పెక్టర్! రాత్రి డీలక్స్ లాడ్జికి మీరు తీసికెళ్ళిన సులోచన ఇప్పుడెక్కడుంది?"-అన్నాను-చాలా ధైర్యంగా దర్జాగా, ఠీవిగా జాలిగా, బాధగా!

ఎస్సయ్ కంగారు పడ్డాడు. కోపం కూడా వచ్చింది-నా ప్రశ్నలో ధ్వనించిన అథారిటీకి.

"నీకెందుకురా! ముందు వారి వేపుచూడూ" అని 'ఎస్సయ్ కోపం' ప్రదర్శించి, చెయ్యెత్తాడు.

"నేను మిమ్మల్నడుగుతున్నాను. ఆమెనేం చేశావ్?" అని దాదాపు అరిచాను. నన్ను గుర్తించగలిగే ఖద్దరు నా ముందు వుందన్న ధైర్యంతో-ఏకవచన సంబోధనలోకి దిగిపోతూ.

"రాస్కెల్! నన్నడుగుతావ్రా!" అని ఊచల మధ్య నించి చెయ్యిచాచి నా జుట్టు పట్టుకున్నాడు.

ఖద్దరుగారు వణికి పోతున్నాడు.

ఎస్సయ్ చేతి మీద ఛప్పున బలంకొద్దీ కొట్టి, నా జుట్టుని విడిపించాడు. ఎస్సై ఆశ్చర్యపోయాడో, ఏం పోయాడో తెలీదు.

"కొంప ముంచేశావ్రా! కొంపలంటుకు పోతున్నాయ్రా" అని పిచ్చిగా అరిచేశాడు ఖద్దర్.

"ఏమయింది స్సార్!" అని యెస్సయ్ అడిగే ఏలు కలగ నివ్వకుండా 'ఖద్దరు' ఏడుపునీ, భయాన్నీ, వణుకునీ, ఇంకా ఇంకా చాలా చాలా చాలా మానవ బలహీనతన్ని కలిపేసి అరిచేశాడు.

"ఆయన...ఆయన..." ఖద్దరాయన నోరెండి పోతోంది. వాక్యం పూర్తి చేయలేక పోతున్నాడు.

"సార్! సార్!"

ఎస్సయ్ వొళ్ళు ఎండి పోతోంది.

వొళ్ళు వొణికి పోతోంది.

వొళ్ళు భయపడి పోతోంది.

"నన్ను కాదురా సార్ అనవలసింది. ఆయన్ని" అని నా వేపు చూపిస్తూ ఏడ్చేశాడు "కాదుకాదు! సార్ కాదు. ఆయన్ని "సార్" అనకూడదు!" అని నా వేపు తిరిగి "మహాప్రభో! మన్నించండి మహాప్రభో! మహాదేవా! మన్నించండి" అని ఊచల అవతలనించే సాష్టాంగపడిపోయి, అందని నా కాళ్ళకి మొక్కేస్తున్నాడు.

ఎస్సయ్ అర్థంగాక పిచ్చాసుపత్రి విశాఖలో వుందా, మద్రాసులో వుందా అని ఆలోచించడం మానేసి ఉద్యోగం గురించి ఆలోచిస్తున్నట్టు కొయ్యబారి పోయాడు.

"వారు...వారు...వారెవరు...ఖ...ఖ.. ద్ద ..రాం బాబూ!" అన్నాడు ఎస్సయ్, రాంబాబుని పూజనీయుడుగా మార్చేస్తూ.

"మీా మొగుడు! మన మొగుడు! మనకందరికీ మొగుడు!" అని ఏడ్చేస్తున్నాడు రాంబాబు. తల బాదేసుకుంటున్నాడు. శోకాలు పెట్టేస్తున్నాడు. మూర్ఛొచ్చినట్టు గింజుకుంటున్నాడు "ఖద్దరుగారు".

నేనెవర్నో నాకా క్షణంలో గుర్తు రాలేదు!

సులోచన!

సులోచన!

సులోచన!

ఏవయింది? ఏవయింది? ఏవయింది?

"ఓగాడ్ దిగిరా! దిగిరా! దిగిరా! దివినించి భువికి, దిగిరా–ఈ ధృతరాష్ట్రభువికి! నాకు శక్తినివ్వు! శక్తినివ్వు భగవంతుడా శక్తినివ్వు" అని దేవుని ఉనికిని ఇన్నాళ్ళూ గుర్తించని నేను దేవుణ్ణి తలచుకుని ఏడ్చాను.

నా పాలరాతి పాలక భువన భవనంలో కూచ్చుని "ఏడ్చి" "ఏడ్చి" "ఏడ్చి" ఆలోచించలేదు. నా హోదా, అంతస్తు అన్నీ మరచిపోయి, మామూలు మనిషినైపోయి ఆలోచించాను.

దేశంలో మానవ రక్తమాంసాలతో, నడపబడుతున్న భారీ పరిశ్రమ, కాటేజీ ఇండస్ట్రీ గురించి–

ఈ జనంమధ్యే ఆలోచించాను.

ఆలో–చించాను.

ఆలోచించాను.

కానీ సులోచన తిరిగిరాదు.

ఆమె గురించి కమిషన్ని వేయనా?

ఆమెను ఏదో చేసేసినవారిని కాల్చి చంపేయ్యనా?

కాల్చి చంపినా నా చర్యని న్యాయస్థానం గర్హించలేదు?

దానికంత పెద్దరికంలేదు.

నామీద చర్య చచ్చినా తీసుకోలేదు.

కానీ,

రాలేని లోకాలకి వెళ్ళిపోయిన ఆ అబల.

బ్రతకడంకోసం, శీలాన్ని తాకట్టు పెట్టేసుకున్న త్యాగమూర్తి. నేను నా హోదాతో ఏం చేసినా తిరిగి రాదు!

రాలేదు!

• సమాప్తం